Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

315379

Vol. 29. ✱ ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 8-6-42 ✱ No. 69

రష్యను నౌకాదళ విధ్వంసయత్నము

నల్లసముద్రంలో జర్మనులు ప్రారంభించుటి

మిడ్వే యుద్ధం

గొప్ప అమెరికను విజయము

శత్రునౌకాబలము నిర్వీర్యమైనది

వాషింగ్టన్, జూన్ 7:—

మిడ్వేలంకలలో జపానుబలములకు ఇంకా శిక్ష తగులుచున్నది. ఇది చాలా గొప్పవిజయము. పెరలు హార్బరుదాడికి కొంతకసి దీర్చుకొనబడినది, అని ఈ యుద్ధమును అమెరికను పసిఫిక్ నౌకాదళసర్వసేనాని వర్ణించినాడు.

మిడ్వేను అమాంతం కూలద్రోయుటకు జపానీయులు సంపూర్ణమైన ప్రయత్నమున చేసినారనిన్నీ, అంతకుముందు ఎల్యూషియాపై వారుజరిపినదాడి మిత్రమండలిబలమును అక్కడనుండి వెళ్లిపోవునట్లు చేయుటకు ఉద్దేశింపబడిన దని తెలియుచున్నది. సిడ్నీ హార్బరుపై జలాంతర్గామి దాడులుగూడ ఆదేశ్యద్దేశంతో జరుపబడినవి.

జపానువారికి 15 నావల నష్టము

ఇంతవరకు మిడ్వేలంకలలో జపానువారికి ఈక్రిందినష్టములు కలిగించబడిన వని అధికారప్రకటన తెలుపుచున్నది:

రెండు (నూడుకూడా) విమానవాహక నావలు, వాటిమీదనుండిన విమానాలన్నిటితో సహా నాశన మొనర్చబడినవి.

మరి రెండు విమానవాహక నావలు చాలా చెడిపోయినవి. వాటిలోని విమానములు చాలావరకు నష్టమైనవి.

మూడుసంగ్రామనావలు పాడయినవి అందులో ఒకటి అనితంగా చెడిపోయినది.

నాలుగు క్రూయిజర్లు చెడిపోయినవి. అందులో రెండు అనితంగా చెడిపోయినవి

మూడు రవాణానావలు పాడయినవి.

జపాను నౌకాబలము నిర్వీర్యమొనర్పబడెను

లండను, జూను 17:—

జపాను నౌకాబలమును చాలావరకు నిర్వీర్యమొనర్చగలిగితిమని అడ్మిరల్ నిమిట్జు తెలిపినమాటనుబట్టి, మిడ్వే ప్రాంతమున బలిష్ఠమైన జపాను నౌకాబలమునకు కలిగిన భంగము శత్రువుకు విపత్తుగా పరిణమించుచున్నదని ఇక్కడ అర్థము చెప్పుచున్నారు. మిడ్వేపై పోటు హవాయిలంకల ఆక్రమణయత్నంలో జపాను చేసిన మొదటి పెద్దయెత్తుగా భావించుచున్నారు. ఆ యత్నం కూలిపోయింది. పెరల్ హార్బరుదాడిలో జపానువారు కలిగించిన నష్టంకంటె ఎక్కువగా శత్రుసేనల కౌన్నాయి, యుద్ధనావలు నష్టపడినవి. మిడ్వే రక్షణలను చప్పబరుచుటకుముందు పంపబడిన దండు తనపని సాధించగలగకముందే సైనికులున్న నావలు తీరమునకు సమీపంచేరగలగకముందే, జపానునౌకాసమూహము యుద్ధానికి దింపబడినది.

కోరలుసముద్రయుద్ధము నందువలెనే, శత్రుబలము తన గమ్యస్థానానికి వేయిమైళ్లదూరమునుండగా నే దెబ్బ తగిలినది. మిడ్వేకు వచ్చిన జపానుబలము ఓహూలంకను ఆక్రమింపదలచియుండెను.

జపానువారి క్రూర్యము

ఇంతవరకు వచ్చిన అధికారవార్తలబట్టి, ఈయుద్ధంలో అనేకపోరాటములు నరుసగా అద్భుతంగా, దారుణంగా జరిగినట్లు తెలియుచున్నది. జపానుసైమానికులు రాత్రులవలె పోరాడిరి. అమెరికనుసైమానికులు గుమ్మటములో దిగుచుండగా, రబ్బరుపడవలలో సముద్రంమీద తిరుగుచుండగా, జపానుసైమానికులు క్రూరమృగాలవలె వారిపై మరఫిరంగులు ప్రయోగించిరి.

వాషింగ్టనులో సంతోషము

మిడ్వేయుద్ధమున "అద్భుతవిజయము చేకూరనున్నది" అని అడ్మిరల్ నిమిట్జు చేసిన అధికారప్రకటన వాషింగ్టనులోని నౌకాశ్రయవారును, ఇతరులున్నూ అమిత ఆనందంతో చూచిరి. ప్రతినిధుల సభలో నౌకావ్యవహారకమిటీ ఛైర్మను అయిన విన్సన్ ఇట్లనెను: "జపానువారితో మనవారు తలపడగానే జరుగగల దని అనుకొన్నట్లే జరిగినది. అమెరికను యోధులు జపానువారికి సముద్రంమీద ఇప్పటివలెనే, తర్వాత మెట్టమీద కొరడాదెబ్బలు తగిలించగలరని యిది స్రువపరుచుచున్నది."

ఆస్ట్రేలియాకు దండయాత్ర ఉపద్రవం తగ్గింది

మెల్బోర్న్, జూను 7:—

మిడ్వేలో జపాను నౌకాబలపరాజయమునుండి పరిశీలకులు ఈ క్రింది సంగతులను పేర్కొరి:

ఆస్ట్రేలియాకు దండయాత్ర ఉపద్రవము తాత్కాలికంగా తొలగినది. జపానువారి విమానవాహకనావలు చాలావరకు లగ్గినందున పడమటి పసిఫిక్‌లోని

సుస్వాగతం

రష్యాలో జర్మనులు ఆక్రమించుకొనిన జనస్థానములను రష్యనులు క్రమముగ స్వాధీనపరచుకొనుచున్నారు. ఈ విధమున శత్రుబారినుండి విడుదలయైన ఒక గ్రామములోని స్త్రీలు పురుషులు అత్యుత్సాహముతో రష్యాసేనలకు స్వాగత మొసగుట ఈదృశ్యము చూపుచున్నది.

నెబాస్టపూలుపై దారుణ విమానయుద్ధము

రష్యను గోరిల్లా దళముల పరాక్రమము

మాస్కో, జూన్ 7:—

నల్లసముద్రములో నున్న రష్యను నౌకాదళమును విధ్వంసముచేయుటకు విచ్చలవిడిగా జర్మనులు విమానములను పంపుచున్నారు.

నెబాస్టపూలువై విమానదాడు లిందుకు ప్రారంభము. ఇప్పట 3 రోజులలో జరిగిన విమాన పోరాటములో 38 జర్మను విమానములు కూలినవి.

నెబాస్టపూలువై దాడుల తీవ్రత

మాస్కో, జూను 7:—

3 రోజులుగా నెబాస్టపూలువైన జర్మను విమానదాడులు చాలా భీకరముగానుండి గత నవంబరు డిసెంబరునాటి దాడులను తలపించుచున్నవని రాయిటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

రష్యనురేడియో ఈవిషయమై ఈక్రింది ప్రకటన చేసెను:—

"మొదట జర్మనులు అప్పుడప్పు డొక విమానమును బాంబులు వేయుటకుగాను నెబాస్టపూలుకు పంపుచు వచ్చిరి. ఇట్లు పంపిన విమానములలో ఇరవై కూలిపోవుట వల్ల ఈపద్ధతి లాభము లేదనుకొని జర్మనులు జూను 1-వ తేది నుండి మొత్తం విమానములను నెబాస్టపూలువైకి బయలుదేరదీసిరి. జూను 1-వ తేదీనే 27 జర్మను విమానములు కూలెను. వేరొకచోట శత్రువిమానాశ్రయములో 11 జర్మను విమానములను, బ్రియాన్స్కు విమానాశ్రయమువద్ద 27 జర్మను విమానములను నాశనమయినవి."

నెబాస్టపోలువై యుద్ధ వివరములు

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

గత నవంబరు, డిసెంబరునాటివలె దారుణమైన విమానయుద్ధములు నెబాస్టపోలు నగరంమీద జరుగుచున్నవి. నల్లసముద్రములో రష్యను యుద్ధనౌకాస్థావరమయిన ఆ పట్టణంపైన జర్మనులు కొత్త పోటు ప్రారంభించిరి. సముద్రమువైపు, మెట్టమీద అన్నివైపులనుండి జర్మను బాంబర్లు ఆరుగుస్తూవచ్చుచున్నవి. సోవియటు ఫైటర్లు, విమానఘ్న శతఘ్నులు వాటిని తీవ్రంగా ఎదిరించుచున్నవి. ముట్టడింపబడియున్న ఆనగరంపైకి నడుచుచున్న జర్మను మోటారు సైన్యవాహినులపై రష్యను స్టార్మవిక్ డైవు బాంబర్లు అనుదినము అనేకమార్లు దెబ్బతీయుచున్నవి. నెబాస్టపోలు రక్షకులు నిలబడిపోరుచున్నారు, అని అక్కడినుండి రెడ్ స్టార్ పత్రికా విలేఖరి వ్రాయుచున్నాడు. మంటలను త్వరగా ఆర్పుటలో సివిలుడిఫెన్సు మనుష్యులకు వందలాది స్త్రీ, పురుషులు సహాయ మొనర్చుచున్నారు. ప్రజలు మామూలుగానే ధైర్యంతో నున్నారు. విద్యుచ్ఛక్తి, నీటిసరఫరాలు ఇంకా పాడుకాలేదు. ముఖ్య సైనికస్థావరములకు దెబ్బ తగులలేదు. మూడు దినములు జరిగిన బాహుళ్యమైనదాడులలో 38 జర్మనువిమానములు కూల్చబడినవి.

లెనిన్‌గ్రాడు రంగమున దారుణయుద్ధం

మాస్కో, జూన్ 8:—

లెనిన్‌గ్రాడు రంగమున ఒక ప్రాంతమున దారుణయుద్ధము జరుగుచున్నది. జర్మనులు భీకరమైన బరులుదాడిని ప్రారంభించిరి. కాని వెనకకు తగ్గవలసివచ్చెను. అని ఇవాళ ఉదయం లెనిన్‌గ్రాడు రేడియో తెలిపినది.

రష్యను గొరిల్లాదళముల పరాక్రమం

దొంగతనంగా శత్రుసైనికదళముల వెనుకకు చేరి, చాటుమాటున యుద్ధము చేయు రష్యను సైనికుల పరాక్రమము జర్మనులకు రాను రాను దుస్సహమగుచున్నది. ఓరెల్ రంగములో జర్మనులైలు నొకదానిని పట్టాలుతొలగించి పడగొట్టిరి. పీరెక్కడనుండురో, ఎచ్చటినుండి ఎప్పుడు వత్తురో జర్మనులు తెలిసికొనజాలక విస్మయులగుచున్నారు. ఈ రష్యనుసైనికుల చర్యలకు బెదిరి రష్యాలో తాము క్రమించిన భాగములో జర్మనులు నివసించుటకు భయపడుచున్నారనియు, వారికి ముళ్ళమీద కూర్చొన్నట్లున్నదనియు ఒక ఇటాలియను దినపత్రిక వ్రాసినది. ఒక్క స్మాలెంస్కురంగంలో ఇంతవరకు చాటుమాటు యుద్ధంలో రష్యనులు 15 వేల మంది శత్రుసైనికులను సంహరించిరి. 27 విమానములను పడగొట్టిరి.

నైట్సుబ్రిడ్జిప్రాంతములో గొప్పబ్రిటిషు విజయము

ప్రధానజర్మనుసైన్యమును వెనుకకు నెట్టివేసిరి

బీర్ హాకీమువై జర్మనుదాడులు కొనసాగలేదు

కైరో, జూన్ 7:—

లిబియాలో టోబ్రూక్‌కొరకు జరుగుచున్న యుద్ధములో నైట్సుబ్రిడ్జి ప్రాంతమునందు బ్రిటిషువారు తిరుగుదాడిగావించి ప్రధాన జర్మనుసైన్యమును పశ్చిమముగా వెనుకకు నెట్టివేసి మరల విజయము సాధించిరి. ఇప్పట వైశాచికరంగమని పేరుపొందిన భయంకరమగుచోట జర్మనుసేనను బ్రిటిషు సేన భేదించెను.

నైట్సుబ్రిడ్జికి 6 మైళ్లు నైరుతిగానున్న హర్మాటు బ్రిటిషువశమైనది.

కైరో, జూన్ 7:—

బ్రిటిషుప్రకటనలో ఇట్లు కలదు:—

"లిబియాలో నైట్సుబ్రిడ్జి ప్రాంతములోను, కొన్నిమైళ్ల దక్షిణమునున్న బీర్ హాకీము వద్దను యుద్ధములు జరిగినవి. బీర్ హాకీమువద్ద జరిగిన యుద్ధము అత్యల్పము. ఇప్పట రెండుమార్లు జర్మనులు దాడివెడలిరి. రెండుమార్లును స్వతంత్రఫ్రెంచిసేన జర్మనులను తరిమివేసి విశేషనష్టము కలిగించెను.

నైట్సుబ్రిడ్జి ప్రాంతమున యుద్ధము

యుద్ధము మున్ముందుగా తీవ్రాతి తీవ్రముగా జరుగుచున్నది నైట్సుబ్రిడ్జి ప్రాంతములోనే. ఈ ప్రాంతములో యుద్ధరంగం నైట్సుబ్రిడ్జినుండి "వైశాచికరంగము"వరకు విస్తరించియున్నది. ఒక్కచోటున సైనికులు జర్మనులు ప్రవేశింపకుండ కాపాడుటతోపాటు బ్రిటిషు టాంకుదళములు ఇచ్చటకు వచ్చిన జర్మను టాంకుదళములను పడమరగా నెట్టుకొనుచుపోయి, సాయంత్రమునప్పటికి అవి బయలుదేరిన చోటుకన్నను ఇంకను పశ్చిమకు తరిమివేసెను. నైట్సుబ్రిడ్జిపై విజృంభించిన జర్మను టాంకులదళములు జర్మను ప్రధానసైన్యములో అతిముఖ్యమైన భాగము. దీనిని ఎదుర్కొనుటలో బ్రిటిషుటాంకులకు బ్రిటిషుకాల్బలదళములు ఫిరంగిదళములు తోడైనవి. మధ్యాహ్నమంతయు విధి విరామములేకుండ యుద్ధముసాగెను. లిబియాలో ఇంతకుముందు ఎన్నడు ఇంత భయంకరమైన యుద్ధము జరగలేదని చెప్పవచ్చును. నైట్సుబ్రిడ్జిప్రాంతంలో అన్నిరకాల అమెరికనుబలములు సులభంగా రావచ్చును. కాబట్టి పడమటి పసిఫిక్‌లో రెండోరంగము ఏర్పరచుటకు దారి చేయవచ్చును. ఇంతకుముందు జపాను మెట్ట, సముద్ర, ఆకాశబలములు కలిసిభాందిన జయములవల్ల జపానువారికి అహంభావాలు, ధీమా కలిగినందున, తమ పెట్రోలు, ఇతర ముఖ్య యుద్ధసామగ్రి అయిపోవటానికిముందే అమెరికను నౌకాదళమును వెదకి పట్టుకొనుటకు వారు బయలుదేరిరి.

కైరో, జూన్ 7:—

నైట్సుబ్రిడ్జికి 6 మైళ్లదూరమునున్న హర్మాటును రోజంతయు పోరాడి బ్రిటిషువారు స్వాధీనపరచుకొనిరి. ఇప్పుడు ఈ ప్రాంతములో తటస్థించిన ఘోరమగుయుద్ధముతో వెనుక లిబియాలో జరిగిన అనేక యుద్ధములలో ఏదియు సరిరాదు.

బ్రిటిషు విమానదాడులు

బ్రిటిషువిమానములు మార్తూబా డెర్నాల మీదను బెఘాజీమీదను శత్రుమోటారు శకటములమీదను, శత్రుసైనిక సమూహముల మీదను బాంబులువేసి క్షేమముగా తిరిగి వచ్చినవి.

కైరో, జూన్ 7:—

బ్రిటిషు విమానదళాధికారులు వెలువరచిన ప్రకటనలో ఈ క్రింది విశేషములు కలవు —

"జూను 6 వ తేది యుద్ధరంగములో జర్మనుటాంకుదళములను సప్లయి మోటారు శకటములను బ్రిటిషువిమానములు నిర్దాక్షిణ్యముగా బాంబులకు ఎరగావించెను. ఈశకటముల మొత్తములు తునకలుగా విరిగి నేలను కప్పివేసినవి. మిడిసిపడిన 3 జర్మనువిమానములు నేలగూలి నిశ్శబ్ద మయ్యెను.



జపాను జలాంతర్గామి నాశనము

ఆస్ట్రేలియా ప్రాంతమున మిత్రమండలి విమానచర్య

ఇంతవరకు ఏడు ముంచబడినవి

లండను, జూన్ 7:—

మిత్రమండలి విమానములు ఒక జపాను జలాంతర్గామిపైన బాంబులువేసి, దానిని నాశనము చేసినవని ఆస్ట్రేలియాలోని మిత్రమండలి ప్రధాన కార్యాలయంవారు తెలిపిరి. దీనితో ఈ ప్రాంతమున జపాను జలాంతర్గాములు నిశ్చయంగా ఏడు నాశనమైనవి. బహుశా ఎనిమిదవది నాశనమై యుండవచ్చును.

1942 సం॥లో హిట్లరు నాశనమగును

మాస్కో రేడియో ప్రసంగం

లండన్, జూన్ 7:—

యువకుల సమావేశములో మాస్కో రేడియో నే డొక ఉపన్యాసము బ్రాడ్‌కాస్టుచేసెను. రష్యావిజయమును సాధించుటకు ప్రయత్నించుచున్న బ్రిటిషు విమానదళమును, అమెరికా యువకులను ఉపన్యాసకు డత్యంతము ప్రశంసించెను. 1942 సం॥లో హిట్లరు, ఆతనిముఠా నాశనమగుదురని ఒక ఉపన్యాసకురాలు ప్రకటించెను.

హంగరీలో స్త్రీలకు నిర్బంధసేవ

లండన్, జూను 7:—

హంగరీలో స్త్రీలకు నిర్బంధయుద్ధసేవ విధిస్తూ ఉత్తరువు యివ్వబడిన దని బుడాపెస్టు రేడియో తెలుపుచున్నది.

మాల్టాపై శత్రుదాడి

కైరో, జూను 7:—

"జూను 6 వ తేది ఉదయం మాల్టాపైన శత్రువిమానములు విజృంభణము చూపినవి గాని వాటిలో నాలుగింటిని కూల్చితిమి." అని బ్రిటిషువారు ప్రకటించిరి.

హంగరీలో స్త్రీలకు నిర్బంధసేవ

లండన్, జూను 7:—

హంగరీలో స్త్రీలకు నిర్బంధయుద్ధసేవ విధిస్తూ ఉత్తరువు యివ్వబడిన దని బుడాపెస్టు రేడియో తెలుపుచున్నది.

ఇంగ్లాండుపై శత్రు విమానదాడి

లండను, జూను 7:—

విమానమంత్రివర్గంవారు ఇవాళ ఉదయం ఇట్లు ప్రకటించిరి:—

నిన్నరాత్రి కొద్ది జర్మను విమానములు ఆగ్నేయ ఇంగ్లాండులో ఒక ప్రాంతంపై ఎగిరి, అక్కడక్కడ బాంబులు వేసినవి. నష్టం అల్పం, జనహాని చాలాతక్కువ. రెండు జర్మను విమానములు, ఒకటి ఆగ్నేయకోస్తా ప్రాంతమున, మరొకటి నిమ్న దేశములలో దానిస్థావరముదగ్గర, నాశన మొనర్పబడినవి.

ఘూచో పతనం

చూషేను విమానాశ్రయ ఆక్రమణ

చైనా యుద్ధవిశేషములు

చంకింగు, జూన్ 7:—

ఘూచో పడిపోయినట్లున్ను, చూషేను విమానాశ్రయములను జపానువారు ఆక్రమించినట్లున్ను ఆదివారం యుద్ధ ప్రకటనలో గలదు.

నగరవీధులలో పోరాటం

చంకింగు, జూన్ 7:—

చింకియాంగు పరగణా ముఖ్యపట్టణమునకు 50 మైళ్లదూరములో నున్న చూషీను పట్టణమువద్ద విమానాశ్రయమును జపానువారు ఆక్రమించిరి. చైనాసేనలు చూషీను నగరప్రాకారముల వెనుకకుపోయినది. ఆనగరవీధులలో ఉభయసేనలకు సకలసమరము జరుగుచున్నది.

సూచో ఆక్రమణ

చికియాంగు పరగణాకు ప్రక్కనున్న కియాంగ్సీ పరగణాలోని సూచో అను పట్టణమును జపానువారు ఆక్రమించిరి.

అమెరికా ఆయుధోత్పత్తి

1944 సం॥లో యిప్పటికంటె యిబ్బడియగును

డెట్రాయిట్, జూన్ 7:—

అమెరికా సంయుక్తరాష్ట్రాల ఆయుధోత్పత్తి బాధ్యుడైన ప్రధానాధికారి డొనాల్డు నెల్సన్‌గారు డెట్రాయిట్ ప్రాంతములోని ఆయుధ ఫాక్టరీలను రోజంతయు తనిఖీ చేసిన మీదట, 1944 సం॥లో అమెరికా ఆయుధోత్పత్తి యిప్పటికంటె రెండింతలగునని చెప్పెను. ఈయనగారితో గూడ బ్రిటిషు ఆయోధోత్పత్తిశాఖ మంత్రి ఆలివర్ లిటిల్‌టన్‌గారును, అమెరికా సం॥రా॥ అరువు కవులుబిల్లు పరిపాలకుడు అవరిల్ హారిమన్‌గారు నుండిరి.

"డెట్రాయిట్ ప్రాంతమున ఉత్పత్తి చాల యెక్కువగా నున్నది. నేడు మేము చూచినది హిట్లరు, గోరింగుగారలు చూచుచో వారు ఆయుధవిసర్జనమైన చేతురు, లేదా ఆత్మహత్యయైన చేసుకొందురు" అని లిటిల్‌టన్ గారు చెప్పిరి.

నెహ్రూ - గాంధి

వార్ధా, జూను 8:—

పండిత నెహ్రూగారు నిన్నరాత్రి యీ వూరువచ్చి నేడు కొద్దినిముసాలపాటు మహాత్మగాంధి గారితో మాటాడించిరి.

మౌలానా అజదుగారు రేపుదయం ఇక్కడకు రానున్నారు.

EDUCATIONAL.

"1ST JULY 1942: FRESH Sessions: Radio Servicing, Wireless Telegraphy, Electrical Engineering, AMIEE - Govt. & London exams - prospective careers - Intensive training in theory & practical work. RADIO ELECTRIC INSTITUTE, Lamington Chambers, Bombay4."

నెకండరీ టైపింగు క్లాసులు

జూన్ 22 వ తారీఖున ప్రారంభము.

తీతము నెల కి రు. 2/8/- ప్రతిసంవత్సరము చాల మంచి రిజల్టులు. వెంటనే దరఖాస్తులు పంపుడు. హెడ్‌మాస్టర్, నోబుల్ టైపింగు స్కూలు, మచిలీపట్టణము.

గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ యిండియన్ మెడిసన్,
కిల్పాక్, మద్రాసు.

మదరాసులోని సదరు స్కూలు ఆవరణలో 1942 జులై 2 వ తేదీ తిరిగి తెరవబడును. వివిధములైన కోర్సులకు ప్రవేశములు జులై నెలలో మామూలుగా తీసికొనబడును. ఎల్.ఐ.ఎం. కోర్సుకు దరఖాస్తులు తీసికొను ఆఖరు తేదీ 1942 జూన్ 15 వ తేదీయై యున్నది. ఇతర వివరములు, పోస్టు బిళ్లలు అంటించి స్వంత చిరునామా వ్రాసిన కవరుతో ప్రిన్సిపాలుగారికి వ్రాసిగాని, లేక 1942 మే 26 వ తేదీ పోస్టుసెంటు జార్జి గెజటు పార్టు 1-బిలో 316 నుండి 319 వరకు గల పేజీలయందు చూచిగాని తెలిసికొనవచ్చును.

కిల్పాక్, మద్రాసు. 6-6-42 } పి. వి. కృష్ణారావు, బి.ఎ., ఎం.బి., బి.ఎస్., ఎఫ్.ఎ.ఎం. ప్రిన్సిపాల్, స్కూల్ ఆఫ్ యిండియన్ మెడిసన్.

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

ఇందుమూలమున యెల్లరకు తెలియ జేయునదేమనగా, ఈ నెల 15-వ తేదీ నుండి లైసెన్సులేని సైకిళ్లు పట్టుకొనబడును. మద్రాసు కార్పొరేషను నుండి ప్రస్తుతపు లైసెన్సును బిళ్లను తీసికొననివారు, వెంటనే సదరు లైసెన్సును బిళ్లను తీసుకొనవలెను. లేనిచో కార్పొరేషన్‌వారు సైకిళ్లను పట్టుకొని యుంచుకొనెదరు.

మద్రాసు కార్పొరేషన్ 5-6-42 } ఎం. క్రిష్ణారావునాయుడు, రెవిన్యూ ఆఫీసరు.

భగవద్గీత - బైబిల్ - కొరాను

సైజు 1018 పుటలు రెండవ ముద్రణ రూ. 4-0-0
మహాపురుషుల జీవితములు ,, 2-0-0
శ్రీ కృష్ణచైతన్యావతారము ,, 2-0-0
మూడు బళిసారికొనువారికి రు. 6-0-0 తూతమీ పోస్టేజి రు. 1-6-0 చేరు.
వి.వి. రత్నశర్మ, దుర్గాఅగ్రహారం, బెజవాడ.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి.వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోో॥ జిల్లా.

అసమానమైన

రేడియం ఎమరీ తగిన గ్రేడ్ గ్రెయినులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయి చేయబడును.

రేడియం ఎమరీ లైనుమిల్లులు, పిండి మరలు, ఎమరీ పేపరు, ఎమరీసుడ్డ తయారు చేయుటకు, గ్రైండింగ్ పిల్సు, మెటల్ యిండస్ట్రీ, ఆప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రో ప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి సుపయోగించును.

సోల్ ఏజంట్లు:— ఆనంద బదర్సు, గోరి బిడ్ నూర్ (మైసూరు సంస్థానం)

రేడియం ఎమరీ దినుసుచోటనూ దొరకును.

సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, ఎండూరి వీరయ్యవీధి, బెజవాడ.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ అ॥ జ్యేష్ఠ బు॥ ఏకాదశి 1942 సం॥ జూన్ 9 మంగళవారం

మం॥ రా 7-5 కే ఉ 5-57 సూర్యా రా 3-8 మొ 4-51 కు.

బు॥ ద్వాదశి జూన్ 10 బుధవారం

బు॥ ద్వా రా 8-1 అశ్వ ఉ 7-22 సూర్యా సా 5-40 మొ 7-23 కు.

ఆంధ్రపత్రిక

1942 సం॥ జూన్ 8-వ తేది సోమవారము

మహాత్ముడు — రాజాజీ

తనకును రాజగోపాలాచారి గారికిని గల రాజకీయ విభేదములు నిజమైన వనియు, చాల పెద్దవనియు వెల్లడించుటవలన గాంధిమహాత్ముడు, ప్రజలను చాల సందిగ్ధావస్థనుండి వరకు తప్పించెను. రాజగోపాలాచారిగారు గూడ ఇకముందైనను, తన ప్రచారమునకు మహాత్ముని వాక్యములను తనకు ప్రమాణముగ నుపయోగించుకొని ప్రజలను భ్రమింపజేయుటను మాని, తాను గాంధిమహాత్మునికి ప్రతికూలోద్యమమును సాగించుచుంటి నని స్పష్టపరచెద రని నమ్మెదము. దీని వలన, వారి ఉభయుల వాదనలను విని, ప్రజలు తమ కర్తవ్యమును నిర్ణయించుకొనుట సులభ మగును.

దేశమునకు ముందు స్వాతంత్ర్యము లభించిననే తప్ప, ప్రజలయ్యైక్యతను నెలకొల్పుకొనుట సాధ్యము గాదని మహాత్ముని నిశ్చితాభిప్రాయము. మహాత్ముడీ విషయమును మరల ఈ వారము హరిజన్ పత్రికయందు హెచ్చరించెను. ఇన్నివత్సరములుగ, భారతీయుల అనుభవములు గూడ ఇట్టి యభిప్రాయమునే ధ్రువపరచుచున్న దని అంగీకరింపక తప్పదు. జిన్నాగారి వైఖరివలన నీ ఐక్యత మరింత దుస్సాధ్యముగ నొనర్చబడినది దేశవిభజనమే జిన్నాగారి లక్ష్యమైనయెడల ఇక ఏకీభావమును తలంచుటకే అవకాశముండదు ముస్లింలీగువారి లక్ష్యము వేరు కాంగ్రెసు లక్ష్యము వేరు అయినపుడు—ఇక వీరు కలసి పనిచేయవలసిన జాతీయ స్వాతంత్ర్య మెద్దియు నుండదు. అటులగాక భారతదేశైక్యతను రక్షించుటయే ఆచార్యులుగారి యుద్దేశమైనయెడల, భారతదేశమును విభజించు సిద్ధాంతమును కాంగ్రెసువారంగీకరింపవలెనని గోరుటయం దెట్టి యర్థమును గనుపింపదు.

కాంగ్రెసు ముస్లింలీగు సమాధానమే రాజగోపాలాచారిగారి ఆశయ మగునెడల జిన్నాగారిని సమీపించి, వారేషరతులపై, కాంగ్రెసుతో కలసి పనిచేయుట కంగీకరించుదురో ఆచార్యులుగారు ముందుగ దెలిసికొనియుండవలసినది. సర్ ఎలిన్ రెంచిగారు "స్పెక్టేటరు" నందు సూచించినటుల, జిన్నాగారు తన మనస్సునందలి అభిప్రాయములను, ఏమాత్రమును స్పష్టముగ వెల్లడించుటకు అంగీకరింపలేదు ముస్లింలీగు నాయకులలో నొకరగు కలీకుజ్జమాన్ గారు పాకిస్థాన్ నిర్మాణమే తమ లక్ష్యము గాదనియు, మరియొక చరమ లక్ష్యమున కిది యొక మెట్టనియు వెల్లడించెను. వారి లక్ష్యమును గాని షరతులను గాని గనుగొనకయే, ముస్లింలీగుతో కాంగ్రెసు సమాధానమును కుదుర్చుకొన నంగీకరింపలేదని, నిందారోపణగావించుట బాధ్యతగల రాజకీయ నాయకుల లక్షణము గాదు. తిరిగి మంత్రిపదవుల స్వీకరించు అవకాశము తప్పిపోయినదను ఆశాభంగముచే- విచేతనను గోల్పోవుట ఉచితముగాదు. రాజగోపాలాచారి గారింతవరకు సాగించుచున్న ప్రచారమువలన, కాంగ్రెసు ముస్లింలీగు సఖ్యము నొకయంగుళ మైనను జగ్గిరకు తీసుకొని రాలేదు. జపానును విరోధించుటకు ప్రజాభిప్రాయమును ఏ మాత్రమును బలపరుప గలుగ లేదు. డాకిని బతులు, శ్రీ భక్తవత్సలంగారు నుడివినటుల కాంగ్రెసు వాదులలో ఇంతవరకున్న ఐక్యతను గూడ చెడగొట్టి, వివాదముల నధిక మొనర్చుటయందు మాత్రము రాజగోపాలాచారిగారు కొంతవరకు సఫలులైయుండవచ్చును. ఇంతకంటె ఎగ్గువ సాధింపగల్గుదు మని శ్రీ ఆచార్యులుగా రైనను తలంచియుండరు. అందుచే ఇప్పటికైనను రాజగోపాలాచారిగా రీ ప్రచారమును విరమించుటుచితము లేనిచో వీరు కాంగ్రెసు నకితకంటె యెక్కువ అపచారమును గావింపకపూర్వమే — కాంగ్రెసు కార్యవర్గమువారుతగినచర్యగైకొనుటుచితము. ఇంతకంటె చాలా తక్కువ నేరములకే, ఇదివరకు పలువురు కాంగ్రెసువాదులపై క్రమశిక్షణచర్య గైకొనబడెను.

వ్యాఖ్యలు-విమర్శలు

కాంగ్రెసువారు ఆదేశించిన ఆత్మరక్షణ, స్వయంసమృద్ధి కార్యక్రమాలను నెరవేర్చవలసిందనీ, దేశంపైకి దండెత్తివచ్చేవాణ్ణి ఎవణ్ణయినా సరే అహింసాత్మకంగా నిరోధించేశక్తిని అలవరచుకోవలసిందనీ అఖిలభారత కిసాన్ మహాసభాధ్యక్షులగు ఆచార్య నరేంద్రదేవుగారు కావించిన వుపదేశాన్ని కిసానులందరూ ఆలించి, అనుసరిస్తారని ఆశిస్తున్నాము.

* * *

ప్రస్తుత పరిస్థితులలో జాతీయైకమత్యం అత్యావశ్యకమని గుర్తించవలసిందిగా శ్రీ నరేంద్ర దేవుగారు కిసానులందరినీ కోరుచున్నారు. కమ్యూనిస్టులేకాక, శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారివంటి సుప్రసిద్ధ కాంగ్రెసు నాయకులు సైతం కాంగ్రెసులో విభేదాలు కల్పించుచున్న ఈ సమయంలో కిసానులందరూ జాతీయసంస్థ యగు కాంగ్రెసును బలపరచుట విధాయకమని నరేంద్రదేవుగారు చేసిన విజ్ఞప్తి వృథాపోదని మా విశ్వాసం.

* * *

జర్మనీ రష్యాపై యుద్ధం ప్రకటించడంతోటే సామ్రాజ్యయుద్ధమల్లా ప్రజాయుద్ధంగా మారింపని కమ్యూనిస్టు పక్షవారు తెలిపే వాదనను ఆక్షేపిస్తూ, ప్రజాయుద్ధంగా మారినట్లయితే అట్లాంటికన్ అప్టస్తూతి ప్రజాళికను జర్మనీచే ఆక్రమించబడిన విరోపియన్ రాజ్యాలకే గాక భారతదేశానికికూడా ఎందుకు వర్తింపజేయరని శ్రీ నరేంద్రదేవుగా రడుగుతున్నారు. బ్రిటను చేసేది ప్రజాయుద్ధ మవునో కాదో నిర్ణయించటానికి బ్రిటిషు ప్రభుత్వం భారత ప్రజాశాంతులను అంగీకరిస్తుందా లేదా అన్నదొక్కటే నిదర్శనం.

* * *

శ్రీ ధేనువకొండ సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన ఒంగోలు తాలూకా గాయకసమ్మేళనంలో ఆంధ్రులకు ప్రత్యేక రేడియోస్టేషను ఏర్పడేవరకైనా మద్రాసురేడియో కేంద్రంవారు ఆంధ్రుల కొక్కవ ప్రాముఖ్యంయివ్వవలెనని తీర్మానించబడింది. రేడియో విషయంలో ఆంధ్రులకోర్కెలు అరణ్యరోదనంగా పరిణమిస్తూవున్నవి. అధికారులనిరాదరణకు ఆంధ్రుల—ప్రజలయొక్క గాని, ప్రజానాయకులయొక్క గాని—అశ్రద్ధకూడా ఒకకారణమని చెప్పవచ్చు. ఒంగోలుతాలూకాలో వలెనే తక్కిన అన్నిప్రాంతాల్లోనూ ఇంతటనైనా రేడియో శ్రోతలసంఘా లేర్పడి ఆంధ్రులకోర్కెలు నెరవేరేవరకు పట్టుదలతో పనిచేస్తాయని ఆశిస్తున్నాము.

* * *

మదరాసు విశ్వవిద్యాలయంలో వలె ఆంధ్రవిశ్వవిద్యాలయం వారుకూడా సంగీతంలో డిప్లొమా పరీక్షలు ఏర్పాటు చేయవలసిందనీ, హైస్కూళ్ళన్నిటిలోనూ సంగీతం ఒక విషయముగా ఏర్పరచవలసిందనీ సభవారు మరొక తీర్మానంకూడా చేశారు. ప్రస్తుతం సంగీతకళ నభ్యసించదలచిన ఆంధ్రవిద్యార్థులు అన్నామలై విశ్వవిద్యాలయానికి కూడా వెళ్లి చదువవలసినవారవుతున్నారు. అన్ని విశ్వవిద్యాలయాలలోకి పురాతనమైన మదరాసు విశ్వవిద్యాలయంలోనూ, అన్నింటిలోకి నూతనమైన అన్నామలై విశ్వవిద్యాలయంలోనూ సంగీతకళ గఱపబడుతూవుండగా ఆంధ్రవిశ్వకళాపరిషత్తుమాత్రం సంగీతకళను ముట్టుకుంటే మైలపడతానని భావించు టెందులకో?

* * *

కాంగ్రెసువారే గాక, దక్షిణదేశస్థులలో రైటు ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రి, సర్ సి. పి. రామస్వామయ్యరు మొదలైన ప్రముఖులనేకులు పాకిస్థాన్ వాదాన్ని ఆక్షేపించియుండగా, దక్షిణదేశస్థులు తమవాదాన్ని ఆమోదించినట్లు శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ప్రకటించుకోటం కేవల ప్రగల్భమని చెప్పాలి. పాకిస్థానాన్ని నిరోధించడం, భారతజాతీయైక్యతను కాపాడటం ఈ రెండు విషయాలూ కాంగ్రెసుకు హిందూ మహాసభకు రెంటికీ సమానాశయాలే. కాబట్టి పాకిస్థాన్ ప్రతికూలప్రచారంకోసం హిందూ మహాసభవారు నిన్నటిరోజున మదరాసులో వుద్యమం ప్రారంభించినందుకు వారిని అభినందిస్తున్నాము.

* * *

బర్మానుంచి స్వదేశానికి తిరిగివచ్చే భారతీయులకు వైద్యసేవ చేసేనిమిత్తం సిల్చార్, గోలండో ప్రాంతాలకు కిదివరలో కాంగ్రెసు తరపున వైద్యులుపల్లి పనిచేస్తున్నారు. ఈసారి దిమాపూరుకు మరికొందరు వైద్యులను పంపుతు కాంగ్రెస్ అధ్యక్షులు ఇందుకు ప్రజలవల్ల ఆర్థికసహాయం అర్థిస్తున్నారు. ఆర్గురు డాక్టరులూ, 12 మంది కంపౌండరులూ, ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టరులూ, 50 మంది వలంటీరులు ఈ కేంద్రంలో పనిచేస్తారట. ఇహ పర సాధనమైన ఈ యుద్ధమానికి దేశీయులందరూ మనఃపూర్తిగా తోడ్పడి అధ్యక్షుని ఆశయ స్ఫూర్తిచేస్తారని ఆశిస్తున్నాము.

'ఆంధ్ర పేపరు మిల్సు'ను ప్రభుత్వం చేపట్టాలి

పతితావస్థయందున్న పరిశ్రమ నుద్ధరించవలెను

భారత వాణిజ్యసభ్యునికి కార్మికసంఘాల విజ్ఞప్తి

యుద్ధపరిశ్రమగ వెంటనే ప్రకటింపవలెనను కోరిక

కార్మికసంఘములతీర్మానాలు

రాజమండ్రి, జూన్ 6:—

రాజమండ్రి కార్మిక సంఘముల సాధారణ సమావేశం మే 31 వ తేదీని రావు సాహెబు సి. ఏ. రెడ్డిగారి అధ్యక్షతను 'చుక్కాబిల్డింగ్సు'లో జరిగినది. అందుఆంధ్ర పేపరు మిల్లుల యాజమాన్యమార్చి యీ క్రింది తీర్మానములను కేటిరి.

ఈ సభకు తాటుక అగ్రహారం ప్రొప్రైటరు, విశాఖపట్నం కర్నాటికు పేపర్సు మిల్సు భాగస్వామియైన వడ్లమాని వెంకటరుబ్బారాయుడుగారు, కాగితం పరిశ్రమలో నిపుణులైన టి. వెంకాజీగారు, తెనాలివర్తకులు యం. బాబురావుగారు వచ్చియుండిరి.

తీర్మానములు

ఇందు యీ క్రింది తీర్మానములను రాజమండ్రి ట్రేడుయూనియను జాయింటు కార్యదర్శి సి. ప్రభాకరరావుగారు రూపొందింపగా సి. హెచ్. శ్రీనివాసరావుగారు బలపరచినమీదట అంగీకరింపబడినవి:—

రాజమండ్రి ఆంధ్రపేపరు మిల్లు వ్యవహారములు ప్రస్తుతం బాగుపడే పరిస్థితిలో లేనందువల్లను, 1941 సం॥నుంచిన్ని ఈ మిల్లులో పనిచేస్తున్న కార్మికులు కుటుంబాలను పోషించలేక నానాకష్టాలు పడుచున్న కారణంచేతను, యుద్ధపరికరాల ఉత్పత్తికి కాగితంగూడా చాలా అవసరమని ప్రభుత్వవారు ప్రకటనలచేస్తూ దాన్ని చాలా జాగ్రత్తగా ఉపయోగించవలసినదిగా ప్రజలకు సలహా నివ్వటంచేతను, భారత ప్రభుత్వంవారు కాగితం, అందుకు సంబంధించిన ద్రవ్యాలు తయారుచేసే సంస్థలయందు ప్రత్యేకాభిమానంతో పనిచేస్తుండటంచేతను, యుద్ధకాలాంతకాలం యీమిల్లులు పనిచేయకుంటే విపరీతనష్టము మిల్లులకు సంభవించి యీరాజధానికంతా గల యేకైక సంస్థ యిటువంటిది లేకుండాపోయి, భాగస్వాములకు పాలనాధికారం, ప్రజలకు కాగితం లేకుండాపోయే పరిస్థితి యేర్పడుతున్నందువల్లను, కాగితం పరిశ్రమను ప్రధాన పరిశ్రమగా యుద్ధానికి పనికిరచ్చేదానిగా ప్రకటించి తమ ఆఫీసర్లద్వారా వెంటనే యీమిల్లుపాలనాధికారము చేయవలసిందనీ, హైస్కూళ్ళన్నిటిలోనూ సంగీతం ఒక విషయముగా ఏర్పరచవలసిందనీ సభవారు మరొక తీర్మానంకూడా చేశారు. ప్రస్తుతం సంగీతకళ నభ్యసించదలచిన ఆంధ్రవిద్యార్థులు అన్నామలై విశ్వవిద్యాలయానికి కూడా వెళ్లి చదువవలసినవారవుతున్నారు. అన్ని విశ్వవిద్యాలయాలలోకి పురాతనమైన మదరాసు విశ్వవిద్యాలయంలోనూ, అన్నింటిలోకి నూతనమైన అన్నామలై విశ్వవిద్యాలయంలోనూ సంగీతకళ గఱపబడుతూవుండగా ఆంధ్రవిశ్వకళాపరిషత్తుమాత్రం సంగీతకళను ముట్టుకుంటే మైలపడతానని భావించు టెందులకో?

* * *

కాంగ్రెసువారే గాక, దక్షిణదేశస్థులలో రైటు ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రి, సర్ సి. పి. రామస్వామయ్యరు మొదలైన ప్రముఖులనేకులు పాకిస్థాన్ వాదాన్ని ఆక్షేపించియుండగా, దక్షిణదేశస్థులు తమవాదాన్ని ఆమోదించినట్లు శ్రీమాన్ రాజగోపాలాచారిగారు ప్రకటించుకోటం కేవల ప్రగల్భమని చెప్పాలి. పాకిస్థానాన్ని నిరోధించడం, భారతజాతీయైక్యతను కాపాడటం ఈ రెండు విషయాలూ కాంగ్రెసుకు హిందూ మహాసభకు రెంటికీ సమానాశయాలే. కాబట్టి పాకిస్థాన్ ప్రతికూలప్రచారంకోసం హిందూ మహాసభవారు నిన్నటిరోజున మదరాసులో వుద్యమం ప్రారంభించినందుకు వారిని అభినందిస్తున్నాము.

* * *

బర్మానుంచి స్వదేశానికి తిరిగివచ్చే భారతీయులకు వైద్యసేవ చేసేనిమిత్తం సిల్చార్, గోలండో ప్రాంతాలకు కిదివరలో కాంగ్రెసు తరపున వైద్యులుపల్లి పనిచేస్తున్నారు. ఈసారి దిమాపూరుకు మరికొందరు వైద్యులను పంపుతు కాంగ్రెస్ అధ్యక్షులు ఇందుకు ప్రజలవల్ల ఆర్థికసహాయం అర్థిస్తున్నారు. ఆర్గురు డాక్టరులూ, 12 మంది కంపౌండరులూ, ముగ్గురు శానిటరీ ఇన్‌స్పెక్టరులూ, 50 మంది వలంటీరులు ఈ కేంద్రంలో పనిచేస్తారట. ఇహ పర సాధనమైన ఈ యుద్ధమానికి దేశీయులందరూ మనఃపూర్తిగా తోడ్పడి అధ్యక్షుని ఆశయ స్ఫూర్తిచేస్తారని ఆశిస్తున్నాము.

సహించి సాధ్యమైనంతత్వరలో తిరిగి దీనిని ప్రారంభించే యేర్పాట్లు చేయవలెనని భారత ప్రభుత్వ వాణిజ్యాంగసభ్యునికోరుటకు తీర్మానించడమైనది. ఈ మిల్లు పనిచేయకపోవటంవల్ల దేశానికి ప్రభుత్వానికిగూడా రోజుకు 10 టన్నుల కాగితం తయారుకావలసిందలేకుండాపోతున్నది.

ప్రభుత్వమునకు రాయబారం

పై తీర్మానాన్ని ఆచరణలో పెట్టటానికి భారతప్రభుత్వ వాణిజ్యసభ్యునివద్దకు రాయబారం పోవటానికి నరసరావుపేట స్పెషలు ఆనరరీ మేజస్ట్రేటు సి. నాగయ్యచౌదరిగారు, బి. ఏ. బి. ఎల్, ఫిల్లీలోని బి. శివరావుగారు, రాజమండ్రి కెమికలు ఇంజనీరు టి. వెంకాజీరావుగారు, రాజమండ్రి మ్యునిసిపలు వైర్మన్, రావుసాహెబు సి. ఏ. రెడ్డిగారు, రాజమండ్రి అడ్వొకేటు దేవత సుబ్బారావుగారు, హిందూపత్రికా సంపాదకులు కే. శ్రీనివాసన్‌గారు, మద్రాసు ఏ. యం. యం. మురుగప్ప చెట్టియారుగారు సభ్యులుగా నుండునట్లున్న తీర్మానింపబడినది.

విజ్ఞప్తి చిత్తు

పై రాయబారమువారు ప్రభుత్వవాణిజ్యసభ్యునకు సమర్పింప తయారుచేసిన విజ్ఞప్తి చిత్తు ఈదినమున ప్రకటింపబడినది:—

రాజమహేంద్రవరం పేపరుమిల్సుకు సంబంధించిన 500 మంది కార్మికులు, వారి కుటుంబములు తిండిలేక మలమలమాడుచు కంఠగతప్రాణులై కష్టనిష్ఠుర నివారణకు వెంటనే తాము దయదాల్చి ఈదురవస్థనుండి తప్పించగల రను భావముతో తమకు విన్నవించుకొనడమైనది.

పేపరుమిల్సు చరిత్ర

రాజమహేంద్రవరంలో ఆంధ్రపేపరు మిల్సు జాయింటుస్టాక్ కంపెనీగ నెలకొల్పబడెను. దీని తొలిపేరు కర్నాటిక్ పేపరు మిల్సు లిమిటెడ్. 1929 లో ఇది లిక్విడేటు చేయబడెను. ప్రభుత్వము ఆరులక్షలు సహాయమొనర్చినను అది సకాలమున చేరకపోవుటవల్లనూ, దుష్పరిపాలన వల్లనూ, డైరెక్టర్లలో తగవులవల్లనూ ఇది నెగ్గలేదు. అచ్చటనే తిరిగి వెలసిన ఆంధ్ర పేపరుమిల్సు కంపెనీగూడా మోతే, పైడా కంపెనీవారలు అన్నంత మొత్తమును వెచ్చించనందువల్ల దానిగతి గూడా అంతేఅయెను. తదుపరి అది అనేకచేతులు మారెను. 1935 లో దయారాం అండ్ సన్సు మేనేజింగ్ ఏజెంట్లు అయిరి. 15 లక్షల రూప్యములు వారు వెచ్చించిరి. వారికిగూడా తగినంత దూరదృష్టి మృగ్యమగుటవలన 1938 లో దీనికి పూర్వగతి తప్పలేదు.

దయారాం అండ్ సన్సులో భాగస్వాములను డిబెంచరు హోల్డర్లకు వారు మిల్లు నప్పగించిరి. వారు బొంబాయి కనరా, పల్సు అండ్ పేపరుమిల్సువారికి కాలు కిచ్చిరి. వారు ఫ్యాక్టరీని నడుపుకొని దిట్టముగ లాభముల గొట్టిరి.

14 లక్షలకు మిల్లును క్రయము చేసుకొన్న వారభిలషించిరి. మేనేజింగ్ ఏజెంట్లకు ముట్టవలసిన సొమ్ముగూడా అంతియే. ఇన్ని ఏర్లుగ ఓర్పుతో వేచియున్న షేర్ హోల్డర్లు అంతయు పోగొట్టుకొనుటయే తప్ప వారికి వచ్చునదేమియు ఇండువల్ల గనుపింపక పోవుట వల్ల వారు క్రయమునకు అడ్డుపెట్టిరి. దానిలో సివిల్ క్రిమినల్ లిటిగేషను పెరిగెను. కూడులక్షలు వెచ్చించి ఇందుల కందరూ నడుములు గట్టిరి. కాని మిల్లు మూసియేయుచిరి. ముందు మిల్లును ఎట్లనో అట్లు ప్రారంభించి మలమల మాడుచున్న కార్మికుల కింతకూడు కలిపించి తదుపరి తగవులాడుకొనవచ్చు నని కార్మికు లెంత ప్రాధేయపడినను ప్రయోజనము శూన్యమైనది.

ఏమిచేసియుండవలసినది

దినమునకు రు. 3,500/- చొ॥న సాలుకు రూ. 14 లక్షలు మిల్లువల్ల లాభము నప్పియుండెడిది. 1941 మేలో మిల్లు మూసివేసిరి. ఇంతవరకు తెరుచలేదు. మిల్లు పనిచేయుచున్నచో రూ. 15 లక్షలు లాభమువచ్చుటయే గాక కార్మికులకు ఇంతకాలము కూటికి లోటు అయ్యెడిదికాదు. అదికాక, షేర్ హోల్డర్లు, మేనేజ్‌మెంటు, కొలుదారులు కొట్లాడుకొనుటయు, తత్ఫలితముగ మేనేజ్‌మెంటు చేతులనుండి మేనేజింగ్ ఏజంట్లుగ అధికారము తొలగుటయూ, కొంత నష్టపరిహారముతో మిల్లువారప్పగింపనని వచ్చుటయూ, వారిదబ్బు వారికివచ్చుచో వారు తమ చేతులు రుబుళ్ళు కొనుటకు సిద్ధముగనుండుటయు తటస్థించినది ఈ విధముగ 1942 సం॥ మే 24 వ తేదీన ప్రతిష్టంభన ఏర్పడినది. కోర్టు కెక్కిన గాని, షేర్ హోల్డర్లు మిల్లుల నడుపనీ లేదు. మొదటి పెట్టుబడినే రాబట్టుకొన లేనప్పుడు షేర్ హోల్డర్లు గావించిన తీర్మానము లట్లుండ మరికొంత మొత్తమును మేనేజింగ్ ఏజెంట్లు వెచ్చించి మిల్లులనడుపుదు రనుట తలంపరానిది. కోర్టుల జంజాటము వదలినగాని బయటివారు పూనుకొనుట సాధ్యము గాదు.

కష్టము లెప్పటికైనా గట్టెక్కవా అని 14 మాసములు కార్మికులు రోజులు లెక్కపెట్టుకొనుచుండిరి. నానాటికి భవిష్యత్తు అంధకారబంధుర మగుటయే తప్ప ఒకనాటికి కష్టములు తప్పునటుల కనిపించుటలేదు. ఇటుల పరిస్థితులు సాగినిచ్చిన యంత్రపరికరము లెందుకైన పనికివచ్చునా, మిల్లుతిరిగి తలెత్తునా? అను సందియము కలుగకతప్పదు.

విషాద విషయము

పేపరు మిల్లునందు హెచ్చుగ తయారు చేయుటకు అవకాశమున్నది. కాగితమునకు గిరాకీయున్నది. అవకాశమిచ్చినచో ధైర్యముగ డబ్బుపెట్టుటకు సిద్ధముగనున్నారు అనంతమైన లీగల్ ప్రతిబంధకములే ఇందులకు ప్రబల అవరోధములగ నున్నవి. 'కాతము తక్కువనాడండి' అని ప్రభుత్వమువారు ప్రకటనలు చేయుచుందురు. యుద్ధములో ఇది గూడా ముఖ్యపరిశ్రమలలో ఒకటియే. యుద్ధావసరమువల్ల చాలగ ఇండియన్ పేపరు మిల్లులలో తయారయిన కాగితమునే ప్రభుత్వమువారు వాడుచున్నారు. ఎంతపొదుముగ వాడుకొనుచున్నను కాగితము అవసరముగనేయున్నది.

మద్రాసురాష్ట్రం దీనికైనా నోచుకోలేదా?

మద్రాసురాష్ట్రములో మహాయితే ఇదొక్కటియే చెప్పదగిన పేపరుమిల్లు. సుమారు 40 లక్షలు దీనికి ఆహుతిచేయబడెను. అయినను మద్రాసులో తయారుచేయబడినది అని చెప్పుకొనుటకు ఒక్కకాగితమైన కన్నులార గాంచుటకు మనము నోచుకొనలేదు. ప్రతి ఇతరరాష్ట్రము చిన్న స్వదేశసంస్థానము గూడా పేపరుమిల్లుల కలిగియున్నవి. అందువల్ల భారతరక్షణ నిబంధనలక్రింద వచ్చు పరిశ్రమలలో ఈ మిల్లును జేర్చి భారతప్రభుత్వము తోడ్పడి దీని పాలనను చేపట్టి మిల్లును నడపుచు, లీగల్ ప్రతిబంధకముల క్రమముగ పరిష్కరించుకొనవచ్చును. మద్రాసురాష్ట్రమునకు పేపరుమిల్లులేని బెలితి లేకుండ, కార్మికులు కూటికి మొగంవాయకుండ, ప్రజలకు కాగితపు కరవు కలుగకుండ ఇది యొక్కటియే ప్రభుత్వము చేయదగియున్నది.

యంత్రాల ప్రాధాన్యం

మిల్లు మూసివేసినప్పుడు తగినశ్రద్ధ జూపనిచో కాగితపు ఉత్పత్తి యంత్రములు ప్రయోజనమునందును, నిలవయందునూ తగ్గిపోవును. "డ్రైయింగ్ సిలెండర్ల"వల్ల కాగితమునకువచ్చు మనుపు అని తుప్పపట్టినచో తరువాత ప్రయోజన ముండదు. ఈభాగములు తిరిగి చక్కజేయుటకు భారతదేశమునందు తగిన యంత్రపరికరములు లేవు. ఈ కాలమున విదేశములనుండి క్రొత్త యంత్రములు వచ్చుట దుర్ఘటము. అందువల్ల వీటి శ్రద్ధవహించవలెను.

అన్నిపార్టీలకు, ముఖ్యముగ కార్మికులకు దీనస్థితి గలుగకుండ ప్రభుత్వము ఈచర్యకు గడంటట కర్తవ్యమని, తీరనినష్టము తొలగించుట కిదియే మార్గమని మావిన్నపము.

తుదిమాట

ఈరాష్ట్రమునందు పారిశ్రామికాభివృద్ధియను నందు అభిలాషగల పెద్దలు గొందరు నిజపరిస్థితులను వాణిజ్యసభ్యునికి దెలిపి పరిస్థితులతీవ్రతను ఆలోచింప రాయబారవర్గమువారికి సంభాషించుటకు అవకాశమిమ్మని గోరుచున్నారు. దీనివిపరీతస్థితిని చూచకనచేయక కార్మికులస్థితిని దయజూచి పతితమగుచున్న పరిశ్రమను ఉద్ధరించి కాగితపు ఉత్పత్తికి తోడ్పడ వాణిజ్యసభ్యుని వేడుచున్నాము.

హిందీ సర్టిఫికేటులు

గత ఫిబ్రవరిలో మదరాసునందు జరిగిన హిందీ పరీక్షలం దుత్తీర్ణులయినవారి సర్టిఫికేటులు త్యాగరాయనగరంలో దక్షిణభారత హిందీ ప్రచారసభయందు తీసుకొనవచ్చునని అర్థ నైజరు వ్రాస్తున్నారు.

దక్షిణ లండనులో బాంబు పేలుడు

25 మంది హతులైరి

లండను, జూన్ 7:—

నిన్న (శనివారం) రాత్రి దక్షిణలండనులో ఎలిఫెంటు అండ్ కాజిల్ అనే జిల్లాలో ఒక బాంబు పేలింది. ఆ బాంబు అంతదరకు గురుతింపబడకుండ ఉండెను. అది పేలినందున 28 మంది హతులైరి. ఒకరు కనబడుటలేదు. ఈలెక్క ఇవాళ మిట్టమధ్యాహ్నానికి తేలినది ఇంకా చాలామందికి గాయములైనవి. గర్నీవీధి రస్తామార్గమున శిథిలములను తొలగించగా వలిగిపోయిన ఆర్గురుచు చిన్నపిల్లల శవములు కానిపించినవి. వారిలో అయిదుమంది వీధిలో క్రికెటులాడుచుండిరి. ఆరవబిడ్డ బైసికిల్ తొక్కుచుండి నట్లుండెను. ఇవాళ ఉదయం మరికొంతసేపటికి వాకిలిమెట్లమీద కూర్చొనియుండిన 17 ఏండ్ల పిల్ల శవము కనిపించినది. పేలుడువల్ల గాయపడినవారు 17 మంది ఆస్పత్రిలో ఉంచబడియున్నారు.

బెల్జియనుకోస్తాలో నౌకా ఘర్షణ

ఒక జర్మను టార్పెడో పడవకు దెబ్బ

లండను, జూన్ 7:—

అడ్మిరాల్టీవారి రిట్లు ప్రకటించిరి:—

ఇవాళ వేకువన మనతేలికనావలు కొన్ని గస్తీతిరుగుచుండగా, వాటికంటె ఎక్కువ బలమైనవి, కనీసం రెండు కొత్తరకం టార్పెడోబోట్లుగల జర్మనయుద్ధనావలతో బెల్జియంకోస్తాప్రాంతమున తలపడినవి. స్వల్పకాలం ఉభయబలములకు పోరాటము జరిగినది. ఒకజర్మ

హార్లిక్సు యిచ్చువరకు ఆహారము భుజింపలేక పోయెను

104 డిగ్రీల జ్వరమన్న ప్రమాదము. ఉష్ణముచే దేహము మండుచున్నప్పుడు ఏ ఆహారము తీసుకొనక పోవుటచే అలసిన స్నాయువులకు తగుశక్తి నివ్వకపోవడము ప్రమాదకరము.

డాక్టర్లు ఆహారపు సంశయమును తీర్చినారు. హార్లిక్సు తగు ఆహారమని ఋజువు చేయబడినది. ఇతరాహారములన్న అసహ్యము. హార్లిక్సు దుర్బలమైన కడుపుకు హాని గలుగజేయక సులభముగా జీర్ణమై సకలావయవములకు తగుశక్తిని ఇచ్చును. తేర్గడ కాలమునందు ఇతర రోగాలు రాకుండ కాపాడును. జ్వరముచే బాధపడి ఇప్పుడు దేహదారుఢ్యముతో నున్నవారందరు హార్లిక్సును అభినందించుచున్నారు. ఆస్పత్రులలో హార్లిక్సు ఇచ్చు ఏర్పాటుచేసినారు.

హార్లిక్స్

కోల్పోయిన శక్తి చైతన్యములను చేకూర్చును

నొప్పులను ఇతర బాధలను తుదముట్టించుడు



ఈ క్రిందికనుబరచినరోగాలను

ఈస్ట్-వైట్

త్వరలో ఆపివేయును

తలనొప్పి, నిద్రహీనత, నాడీవ్యాధి, మనోవ్యాధి, నరముల నొప్పులు, అజీర్తి, మలబద్ధము, వాతరోగము

ఈస్ట్-వైట్ రోగాలను త్వరలో రూపుమాపు ఒక టానిక్. దీని ఫలమునకై ఘంటలకొలది నిరీక్షింప అవసరము లేదు. కొన్ని నిమిషములలో మార్పును చెందగలరు. నొప్పి తగ్గును! బలహీనతపోయి బలిష్ఠులగుదురు! మనోవ్యాధి మాయమగును! ఆశ్రద్ధ అంగీకరించుడు! జీవనము సౌఖ్యదాయకమగును జీవించుటకు ఇచ్ఛగింతురు. మీరే పరీక్షించి చూడుడు.

విమానదాడిలో గాయపడి వాడొకడు ఈస్ట్-వైట్‌ను శ్లాఘించుచున్నాడు

ఈ పత్రికను చదివినచో ఆది ఇర్వింగ్స్ ఈస్ట్-వైట్ అనతికాలములో గుణమునిచ్చు ఒకగొప్ప టానిక్ అని తెలియబరచుచున్నది. అయ్యా,

విమానదాడిలో నేను చిక్కుకొన్నదానను. నా దేహస్థితిని మీరే యూహించుడు. నరముల పటుత్వము సున్నదైనది. నాన్నేహితుడొకడు ఈస్ట్-వైట్‌ను సేవించుమని చెప్పెను. సేవించినప్పటినుంచి నూతన స్త్రీనైనాను. ఆహా! ఎంత అద్భుతమైన టానిక్ ఇది! ఇట్లు,

(Sd) Miss M. B.

అన్ని అంగళ్లలో, స్టోర్లలో లభించగలదు.

ఈస్ట్-వైట్

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్త్రాణ, నిష్పస్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4 వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

ఆంధ్రదేశ వార్తలు

కొనకంచి

జూను 3:—స్థానిక పంచాయతీ కోర్టుకు నల్లబోతు రామనాథం, కొనకంచి చక్రధరరావు, లేపాల లక్ష్మీనారాయణ, పొందూరు సోమయ్య, ములుసా పెద్దనరసయ్యగార్లు సభ్యులుగా ఎన్నుకోబడిరి. (వి.బ.)

బందరు

జూన్ 3:—బందరు మునిసిపాలిటి బిల్ కలక్టరు రత్నం శ్రీరామారావు మునిసిపల్ ద్రవ్యము నపహరించి పారిపోయెనని పోలీసువారు సందేహించుచుండిరి. వీరు కొన్ని నెలలనుండి కనుపడకుండిరి. పోలీసువారు నిన్నటిదినం ఇతనిని చిలకలపూడిలో అరెస్టు చేసిరి. (స్వ. వి.)

రాచూరు

తాడేపల్లిగూడెం, జూన్ 2:—ఆర్. వేంకటరెడ్డి, సి. రామయ్య, బి పిచ్చిరెడ్డి, ఎ. వెంకటరెడ్డి, జి. అప్పలస్వామి వి. పిచ్చయ్య, పి. వేంకన్న, సి. వీరయ్య, కె మేకలరత్నంగార్లు స్థానిక పంచాయతీ కోర్టు సభ్యులుగా యెన్నుకోబడిరి. (స్వ వి.)

గణపవరం

తాడేపల్లిగూడెం, జూన్ 2:—చింతలపాటి వెంకటరాజు, జి. సుబ్బరాజు, హెచ్. ప్రకాశరావు, కె. సింహాచలం, ఎం. యూనేబు, జి. రామయ్య, ఎస్. సుబ్బరాజు, ఎం. నరసయ్యగార్లు స్థానిక పంచాయితీ కోర్టు సభ్యులుగ ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

చేబ్రోలు

తాడేపల్లిగూడెం, జూను 2:—యెలి శెట్టి సీతయ్య, బి. ముదలయ్య, పి. లక్ష్మీపతి, పి. రామయ్య, ఎం. జిన్నయ్య, ఎ. అచ్యుత రామయ్య, కె. సత్యనారాయణమూర్తి, వి మల్లయ్యగార్లు స్థానిక పంచాయతీ కోర్టుసభ్యులుగా యెన్నుకోబడిరి. (స్వ. వి.)

అన్నవరము

భీమవరము, జూను 2:

భీమవరము తాలూకా, అన్నవరము గ్రామములో, శ్రీ ఉద్దరాజు బంగార్రాజు యాజమాన్యమున గ్రామస్థులందరూ సమావేశమై, "శ్రీ రామకృష్ణ గ్రంథాలయము" అను పేరుతో, ఒక గ్రంథాలయమును స్థాపించుకొనిరి. (స్వ. వి.)

వెంటపాడు

తాడేపల్లిగూడెం, జూను 2:—కె. వేంకటస్వామి, జి. సత్యం, యి. సి. పల్లయ్య, ఎస్. నర్సిరెడ్డి, ఎం. విశ్వనాథం, పి. అప్పారావు, ఎం. రామానుజ, బి. అప్పలస్వామి, డి. రాములు, బి. చంద్రయ్య, డి. కృష్ణస్వామిగార్లు స్థానికపంచాయతీకోర్టు సభ్యులుగా యెన్నుకోబడిరి. (స్వ. వి)

తాడేవల్లిగూడెం

జూను 2:—స్థానిక పంచాయితీ కోర్టుకు దామోదరపు నరసింహ అప్పారావు సూర్యభట్ల బుచ్చేశ్వరరావు, చింతలపాటి జగన్నాథరాజు, పి. కొండలరాయుడు, రా॥ వెంకటకృష్ణరావు, రావుల సూర్యారావు, మూసా పాహెబు, రెడ్డి బంగారయ్య, ఎ. సుబ్బారాయుడు, కె. కృష్ణస్వామి, సి. సూర్యనారాయణగార్లు సభ్యులుగ ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

చీమకుర్తి

జూన్ 2:—స్థానిక వైశ్యులు ఆర్యవైశ్యయువజన సంఘమును స్థాపించిరి. శ్రీయుత చలువాది సుబ్బరాయుడుగారిని అధ్యక్షులుగాను, గట్టుపల్లి రాఘవయ్యగారిని ఉపాధ్యక్షులుగను, దుద్దు హనుమంతరావుగారిని కార్యదర్శిగాను, కూరపాటి వెంకటేశ్వర్లుగారిని కోశాధికారిగాను ఎన్నుకొనిరి. (ఒ. వి.)

గుడివాడ

జూను 2:— స్థానిక స్కూళ్ల ఇన్స్పెక్టరు ఆఫీసు గుమాస్తా శ్రీ తుమ్మలపల్లి సుబ్బారావుపంతులుగారు గత రాత్రి ఆఫీసు నుండి ఇంటికి వచ్చుచుండగ నెవరో వెనుక నుండి వచ్చి, రూ 3600 ల కరెన్సీనోట్లు, ప్రామిసోర్లు మరి కొన్ని విలువగల దస్తావేజులు గల కట్టను వారివద్ద నుండి లాగుకొని పారిపోయినట్లు తెలియుచున్నది పోలీసు విచారణ జరుగుచున్నది. (స్వ. వి.)

పిప్పర

తాడేపల్లిగూడెం, జూన్ 2:—స్థానికపంచాయితీకోర్టుకు ఇందుకూరి మారిరాజు ఇందుకూరి సత్తిరాజు, కొలనవాత వెంకటరాజు, పెంటపాటి సత్యనారాయణగారి ప్రకాశరావు, గంటూ వెంకన్న, కైగాల చిన్నసుబ్బన్న, మసాల గంగరాజు దండు సత్యనారాయణరాజు, దండు నరసింహరాజు, ఇందుకూరి సత్యనారాయణరాజుగార్లు సభ్యులుగ యెన్నుకోబడిరి. (స్వ. వి.)

బందరు హిందూ హైస్కూలు

విద్యాశాఖ డైరక్టరు ప్రమోషనులను రద్దు చేయుట

(స్వకీయవిలేఖరి)

బందరు, జూన్ 4:—ఏప్రిలునెలలో సాంవత్సరిక పరీక్షలు జరుగుటకు పూర్వం జిల్లాకలెక్టరుగారి ఉత్తరువుల ననుసరించి బందరు హిందూ హైస్కూలు మూసివేయబడెను. హైస్కూలు పరిధి జూన్ మాసవవారములో తెరవబడునట్లు ప్రకటింపబడెను.

గతవారం పాఠశాలాధికారులు సమావేశమై ప్రమోషనుల విషయమై ఆలోచించుచూడు నెలలు అర్ధసంవత్సరం పరీక్షల ఫలితములను ఆధారముగ నైకొని ప్రమోషనులు చేసిరి.

సంవత్సరాంతమున పరీక్షలు జరుపక ప్రమోషనులు చేయుటవల్ల పెక్కుమంది విద్యార్థులకు అన్యాయము కలుగునని విద్యార్థుల గార్డియనులు విద్యాశాఖ డైరెక్టరుగారికి అర్జీలు పంపిరి.

అందుపై ఈ ప్రమోషనులను రద్దుచేయుచు సాంవత్సరికపు పరీక్షలను జూన్ 22 వ తేదీనుండి జరుపవలయునని కోరుచు విద్యాశాఖ డైరెక్టరుగారు పాఠశాలాధికారులకు ఉత్తరువులు పంపిరి.

కృష్ణాజిల్లా మహిళాసంఘం

వైజ్ఞానిక శిక్షణశిబిరం

బెజవాడ, జూన్ 4:—కృష్ణాజిల్లా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీమతి కాట్రగడ్డ హనుమాయమ్మగారిట్లు వ్రాయుచున్నారు:—

కృష్ణాజిల్లా మహిళాసంఘ యాజమాన్యమున బెజవాడలో ప్రారంభించబడిన స్త్రీల వైజ్ఞానిక శిక్షణశిబిరం అత్యంతోత్సాహంగా నడుస్తోంది. 50 మంది విద్యార్థినులు ఉపన్యాసములకు హాజరగుచున్నారు.

ప్రతిరోజు ఉదయం సాయంకాలం మిల్లీ సోలిర్ గారు డ్రిల్లు ఆటలు నేర్పుచున్నారు. డాక్టరు అచ్చమాంబగారు, నర్సింగ్, మెటర్నిటీ, శిశుపోషణలమీద ఉపన్యసిస్తున్నారు. కంఠంనేని చలపతిరావుగారు బి ఏ., బి టి., రాజకీయ భూగోళమునుగూర్చి, యం. రాధాకృష్ణగారు యం. ఏ, రసాయనిష్లవము, ప్యాలోని విద్యావిజ్ఞానములగూర్చి, చెలపాని వాసుదేవరావుగారు ప్రజాయుద్ధం - స్త్రీల కర్తవ్యమునుగూర్చి ఉపన్యసించారు.

3 వ తారీఖు ఉదయం మద్రాసు అసెంబ్లీ డిప్యూటీస్పీకరు శ్రీమతి ఆదంట కుక్కిమ్మగారు ఆంగ్లమహిళాఉద్యమాన్నిగూర్చి ఉపన్యసించారు.

తుమ్మల వెంకట్రామయ్యగారు భారతజాతీయోద్యమముపై ఉపన్యాసములను ప్రారంభించారు.

ఉపన్యాసాల అనంతరం నోట్సు చెప్పబడుచున్నవి.

3 వ తారీఖు సాయంకాలం శిబిరవిద్యార్థినులకు కాకమాను సుబ్బారావుగారు ఝాన్సీ లక్ష్మీబాయి కథ, రష్యా, జర్మనీ యుద్ధము బుర్రకథగా చెప్పిరి.

ప్రతిరోజు మధ్యాహ్న విరామసమయంలో పాటలు, పత్రికాపఠనలు నేర్పబడుచున్నవి. రాత్రి భోజనానంతరం 8 గం. నుండలు 9½ గంటలవరకు వాగ్వాదములు జరుగుచున్నవి. విద్యార్థినులంతా ఉత్సాహంగా వానిలో పాల్గొనుచున్నారు.

శిబిరం యీనెల 14 వ తేదీవరకు ఉంటుంది.

ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు సంఘము

శ్రీకాకుళము, జూన్ 4:—ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు సంఘపు అధ్యక్షులు శ్రీ తాళూరు రామకృష్ణారావుగారు రాజీనామా ఇచ్చినందున మరల జరిగిన ఎన్నికలలో శ్రీ గరిమెళ్ల కుమారస్వామిగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి.

సంద్యాల

జూను 1:—ఇచటి విక్టోరియా రీడింగు రూము, అండ్ ఎడ్వర్డు కారొనేషన్ లైబ్రరియొక్క సభ్యుల వార్షిక సమావేశము నేడు జరుగగా ఈ దిగువ వారిని నూతన కార్యవర్గముగా ఎన్నుకొనిరి.

శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారు (అధ్యక్షులు), శ్రీయుత దేశాయి శ్యామరావుగారు (కార్యదర్శి), శ్రీయుత పి. ఎస్. కుమారస్వామిగారు (లైబ్రేరియన్), శ్రీయుతులు యస్. సుబ్బారాయుల, వేళాయి రామారావు, యం. సుబ్బారెడ్డి, ఆత్మకూరు నాగభూషణం, జి. పర్వతశాస్త్రి, యం. సుబ్బారెడ్డిగార్లు (సభ్యులు). (స్వ. వి.)

మదరాసు రేడియోలో ఆంధ్ర గాయకులకు ప్రాముఖ్యం

ఒంగోలుతాలూకా గాయకసమ్మేళనం తీర్మానం

తిమ్మసముద్రం, జూన్ 2:—80-5-42, 31-5-42 తేదులలో యీ గ్రామమున శ్రీ గాయకరత్న ధేనువకొండ సుబ్బారావు పంతులుగారి అధ్యక్షతన ఒంగోలు తాలూకా ప్రథమ గాయకసమ్మేళనము జరిగినది. తాలూకానుండి సుమారు 70 మంది గాయకులు సభ నలంకరించిరి.

అధ్యక్షులవారు కర్ణాటకసంగీతప్రాశస్త్యమునుగురించిన్నీ, ఒంగోలుతాలూకా సంగీతవిద్యయందు పొందిన స్థానమును గురించిన్నీ మట్లాడి.

తరువాత శ్రీ గాలి పెంచలనరసింహారావుగారు, చెదలువాడ వెంకటరమణయ్యగారున్ను హరి వెంకటేశ్వర్లుగారున్నూ, శ్రీ అధ్యక్షులవారున్నూ పాటకచేరీలను చేసిరి. శ్రీ మనుమద్ద వెంకటప్పయ్యగారున్నూ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారున్నూ శ్రీసుబ్బారావుగారి యొక్కయు ఇతరులయొక్కయు పాటకు చాల సంతోషించుచూ మాట్లాడిరి.

మద్రాసు విశ్వవిద్యాలయము వారివలెనే ఆంధ్ర విశ్వవిద్యాలయంవారున్నూ సంగీతములో డిప్లొమా పరీక్షలను ప్రత్యేకంగా యేర్పాటు చేయవలసినదనిన్నీ, అన్ని హైస్కూళ్లలోను సంగీతముగూడ ఒకవిషయముగా యేర్పరచవలసినదనిన్నీ మద్రాసు రేడియోస్టేషనులో ఆంధ్ర గాయకులకు ఎక్కువ ప్రాముఖ్యం యివ్వవలెననిన్నీ తీర్మానములు చేయబడెను.

ప్రతినిధులకు అందరకున్ను శ్రీ గోరంట్ల సీతారామయ్య, పెదవీరయ్యగారలు భోజనఫలాహారముల నిచ్చిరి. (ఒ. వి)

నంద్యాల పురపాలక సంఘం

విద్యపన్ను హెచ్చింపు ఖాయపరుపబడుట

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జూను 2:—నంద్యాల పురపాలకసంఘపు గత సమావేశమునందు విద్యపన్ను వేయుటనుగూర్చి గానింపబడియున్న తీర్మానమును పునరాలోచించుటకుగాను, పదకొండుగురు సభ్యులు కోరికపై శుక్రవారంరోజున ఒక ప్రత్యేక సమావేశము జరుపబడెను. వైస్ చేర్మన్ గారగు శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారు అధ్యక్షత వహించిరి.

కొంత చర్చ యైనపిదప గతసమావేశమునాడు విధింప నిర్ణయించిన విద్యాపన్నును ఖాయపర్చుచు, తమ తమ పాఠశాలలందు ఎక్కువగా విద్యార్థులను జేర్పించి విద్యాసూత్రప్రకారము కనీస పరు నిర్ణీతసంఖ్య విద్యార్థులను పురమున వుపాధ్యాయులు తగు కృషిజేసి తమ పాఠశాలలందు చూపించవలసిన దనియు, అందులకు చూడుమాసము కాలవ్యవధి నొసంగి, అట్లుగానిచో అనవసరముగా నిర్ణయించబడు వుపాధ్యాయులను అనంతరము వుద్యోగములనుండి తొలగించుటకును కౌన్సిలువారు తీర్మానించిరి. స్థానికయస్. పి. సి. ఏ. సంఘమునకు విరాళముగారు. 100/- లను కౌన్సిలువారు మంజూరు చేసిరి.

రాయచోటిలో గొప్ప గాలివాన

కడప, జూన్ 4:—కడపజిల్లా, రాయచోటితాలూకా, తిమ్మసముద్రము గ్రామములో గత సోమవారము సాయంకాలము బ్రహ్మాండమగు గాలి ప్రారంభమై—గాలితోగూడ వర్షము వచ్చుటచే ఆ గ్రామములో యుండిన అనేక పెద్ద వృక్షములు, మామిడితోటలలో ఫలభరితములై యుండిన వందలకొలది మామిడివృక్షములు వేళ్లతోకూడ పెకలింపబడి నేలగూలెను. గ్రామమునకు దగ్గఱగా యుండిన వానులెల్ల జలభరితములై పోయెను. సుమారు 50 కొబ్బెలు వానులో కొట్టుకొనిపోయి మరణించెను. గ్రామములో యుండిన బోదకొట్టములన్నియు గాలిచే కొట్టుకొనిపోయెను. ఒక పిల్లవానిపై ఒక పెద్ద చింతచెట్టు పడుటచే మృతినొందెను. (స్వ. వి.)

తంతి ప్రకటన

యుద్ధంజరిగినే పర్యంతం రాజుగారి జన్మదినం సెలవుదినముగా పరిగణింపబడదు. అరోజున తపాలాఫీసులు ఎప్పటివలె పని చేయును. సాధారణ తంతివార్తలు అంగీకరింపబడును.

కర్నూలుజిల్లాలో 'కుమ్రి' వ్యవసాయపు పేర్పాట్లు

జిల్లాకలెక్టరు వుత్తరువులు

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జూన్ 4:—'కుమ్రి' వ్యవసాయ విధానము ప్రకారం ఆహార ధాన్యపుపైర్లను పండించుటకు యీ జిల్లాయందలి రిజర్వు అడవులందు ప్రస్తుతమునకు యీ దిగువదెల్పిన ఫారెస్టు రేంజీలందు భూమిని ప్రత్యేకించుచు, అందులకు వుపక్రమించు రైతులు ఆయా జిల్లా ఫారెస్టు ఆఫీసర్లకు దరఖాస్తులు పంపుకొనవలయునని కర్నూలు జిల్లాకలెక్టరగు శ్రీ టి. యస్. రామయ్యగారు ప్రకటించియున్నారు.

కర్నూలు పశ్చిమ ఫారెస్టు డివిజను:—బైర్లూటి 40 ఎకరములు, పెచ్చెరువు 20, శివపురం 90, గుండ్ల బ్రహ్మేశ్వరము 40, నంద్యాల 35, శిరువెళ్ళ 40 ఎకరములు.

కర్నూలు తూర్పు ఫారెస్టు డివిజను:—కోడుమూరు 600 ఎకరములు, గంజివారిపల్లె-170, సిద్దలూరు-180, తుర్కిమెళ్ల 500 ఎకరములు.

యీ జిల్లా యందలి అనంతపురం, గుంటూరుజిల్లాల ఫారెస్టు డివిజనులకు సంబంధించిన ప్రదేశములను 'కుమ్రి' వ్యవసాయమునకు ప్రత్యేకించుటనుగూర్చి త్వరలో వివరములు దెల్పబడుననియు, 'కుమ్రి' వ్యవసాయమునకు రిజర్వు అడవులందు యింకను ఎక్కువప్రదేశము రైతులకు వలయునో, ఎక్కువ ప్రదేశములు ప్రత్యేకింపబడునని తెలియు, ప్రకటింపబడుచున్నది.

'కుమ్రి' వ్యవసాయవిధానమనగా రిజర్వు ఫారెస్టునందు పట్టాకు గాకుండా, ప్రత్యేకింపబడిన ప్రదేశములందు పైరు సాగుజేయుట.

తిరుపతిలో భిక్షగాండ్రకు వసతిగృహం

శ్రీ రామలింగచెట్టిగారు ప్రారంభోత్సవం జరుపుట

తిరుపతి, జూన్ 6:—తిరుపతి దేవస్థానం కమిటీతరపున నూతనముగ నిర్మింపబడిన, బిచ్చగాండ్ర వసతిగృహమును కమిటీ అధ్యక్షులగు శ్రీ టి. ఏ. రామలింగం శెట్టిగారు నిన్నటిరోజు సాయంకాలం, తిరుపతికి 1½ మైలు దూరమునందు అక్కారంపల్లె గ్రామంలో ప్రారంభోత్సవమును జరిపిరి. ఈ సందర్భమున అధ్యక్షులగు శ్రీ టి. ఏ. రామలింగం శెట్టిగారిట్లు తెలిపిరి:—కడచిన సంవత్సరములనుండి కవిగారు కొన్ని స్కీములను ఆచరణలో పెట్టించుటకు ప్రయత్నపడిరి. కాని తగుప్పకార్యము మాత్రం పూర్తిగ కొనసాగినది. తిక్కిన స్కీములు అనగా తిరుమల శ్రీ వెంకటాచలపతి స్వామివారికి వెండి రథము, తిరుమల కొండపు మోటారురోడ్డు, తిరుమలకొండలోని వీధులను సిమిటీరోడ్లుగా చేయుట మొదలగు పనులు ప్రారంభింపబడినవి గాని పూర్తియగుటకు ఒకటి రెండు సంవత్సరములు పట్టును. భిక్షుగాండ్రు, కష్టులు మొదలగు వ్యాధిగ్రస్థులకుగాను ఈ వసతిగృహ మేర్పాటుకావచ్చినది. శ్రీవారి ద్రవ్యమునుండి ఈ వసతిగృహమును నిర్మించినందుకు నెల 1 కి రు. 4-8-0 లు ఖర్చుతో భోజనములు పెట్టించబడును. ఔషధములు ప్రత్యేకముగ నివ్వబడును. సుమారు 60, 70 మందికి బస్తెట్టులో అంచనా వేయబడివున్నది. హెల్త్ ఆఫీసరు ఒకరు నియమింపబడుదురు. వారు చేయగలిగిన పనులనే ఈ వసతిగృహము నుండుకు రాకలెను. హిందూ దేశములో యిట్టి వసతిగృహ మెచ్చటను లేదనిరి.

నూతనముగ నిర్మింపబడిన కమిషనరు బి బి శ్రీహరిరావు గారికి వందనసమర్పణతో సభ ముగిసెను. (స్వ. వి.)

ఒంగోలుతాలూకా గ్రంథాలయ మహాసభ

తిమ్మసముద్రం, జూన్ 2:—30-5.42, 31-5-42 తేదీలలో ఈ గ్రామములో ఒంగోలుతాలూకా తృతీయ గ్రంథాలయ మహాసభ శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతను జరుపబడినది. శ్రీ అనుసుమల్లి శ్రీనివాసరావు పంతులుగారు ప్రారంభోపన్యాసము నిచ్చిరి. తాలూకాలోని వివిధ గ్రంథాలయ ప్రతినిధులును పాల్గొనిరి. శ్రీ కస్తూరి కుటుంబరావుగారు, పి. లక్ష్మణశర్మగారలు గ్రంథాలయోద్యమమును గురించిన్నీ బాలకేసరి పత్రికాధిపతులు శ్రీ మేడిచర్ల ఆంజనేయమూర్తిగారు బాలవిజ్ఞానమును గురించిన్నీ మాట్లాడిరి. పంచాయితీ గ్రంథాలయ వార్షిక సభకు శ్రీ శరణు రామస్వామి చౌదరిగారు అధ్యక్షత వహించిరి. (ఒ. వి.)

దేశీయ పరిశ్రమను ప్రోత్సహించుడు

1" పావడ తేపులు 16 గజముల పొడవుగల 8 రోలుల బండిలు ఒక్కొక్కటి.

అచ్చ తెలుపు, తెలుపులో యెరుపుచారలు గలవి } రూ. 2-0-0
ఎరుపు, ఆకుపచ్చ రూ. 2-4-0

ఏ రైల్వేస్టేషనుకైనను బండిలు 1-కి యఫ్. ఒ. ఆర్. గా సప్లయి చేయబడును. మీ ఆర్డర్లను పంపుకొనుడు:—

శ్రీ వేదనాయకి ఇండస్ట్రియల్సు,
భవాని, (దక్షిణ ఇండియా).

ఆర్షరసాయనశాల, ముత్యాల.

ఆయుర్వేదౌషధములకు నిలయం

శాస్త్రీయమైన హోమియోపతి మందులు, గ్రంథములు, మంగులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.

డాక్టరు లంకరామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

Rs. 5000 REWARD



దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిషాదులు చేర్పక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలికలతో ముసలితనము లోకములో లేకుండచేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవశాశము కలిగించితిమి.

గుణము లేనిచో డబ్బు తాపసుచేతుము. గంటలో వీర్యమును గట్టిపరచి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5, భార్తిలలం పెంటెడ్ క్రీమ్ రు. 3 సీసా (పైపూతకు)

Dr. A. S. Murthy, Chicacole.

నోటీసు

ఇంతటినుండి బల్లారి స్టేషనులోని రిఫ్రెషింగ్ రూములు ప్రజలయుపయోగార్థము వినియోగింప బడవని యిందుమూలమున తెలియపరచడమైనది.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

—: విలాసమార్పు :—

పి. వి. రాజన్ & కంపెని,

మదరాసు నళ్ళం & R. S. సుగంధ ముక్కుపొడి తయారు చేయువారు

నెం. 10 అరుణాచల రెడ్డివీధి,
అరక్కోణం N. A. Dt.

ఈ విలాసమునకు జాబు వ్రాయుటకు కోరుతున్నాము.

ఎల్లపుడు రెడ్ స్టార్ బ్రాండు

ఎసెన్సులు కలర్లు వాడుడు.

యేరియేటెడ్ వాటర్సు, మర్బతులకు, మిఠాయిలకు, రొట్టెలకు, పైనాపిల్ బ్రాండు యెసెన్సులు, కలర్ పౌడర్లు వాడుడు. శ్రేష్ఠమైనవి. చౌక.

స్టాకులకు, సబ్ ఏజన్సీలకు ఈ క్రింది విలాసము నకు వ్రాయుడు:—సోల్ ఏజంట్లు

ఆర్. యస్. రాజన్, 43, బందర్ వీధి, మద్రాసు.



హిందూ దేశములోని బలహీనజనులకు

ఒక సుప్రసిద్ధ డాక్టరు సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు.

ఇటువంటి ప్రకటనలను చూచి, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టుకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన నేలకొలది మంది కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

ఏడుదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

ఏడుదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతదైనా విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. ఏడవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీరెండు మందులపేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించినవెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యింకను అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీనిని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. "మా "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదుతాపసు చేసెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

ఏడురోజుల మందుసెల రూ. 5/- తపాలచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address:
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.O.41, DELHI.

ఈప్రచారాన్ని ప్రస్తుతం విరమించడం ఉత్తమం

ఆచారిగారికి శ్రీ కాళేశ్వరరావుగారి సలహా

అఖిలప్రపంచ మహమ్మదీయ సామ్రాజ్యమునకు పాకిస్థాను మొదటిమెట్టు అను హెచ్చరిక

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జూన్ 8:—

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిని ఆంధ్రపత్రికా విలేఖరి సందర్శింప ఇట్లు చెప్పిరి:—

మద్రాసుప్రభుత్వ మాజీప్రధానియున్నూ, మద్రాసు అసెంబ్లీ అధ్యక్షులున్నూ, దక్షిణ హిందూస్థానములో తమ ప్రచారపర్యటనమును ముగించిరి. వారిద్దరును గొప్ప కాంగ్రెసువాదులు. కాని, వారు ఎక్కడ ఏసభలో ఉపన్యసించినను కాంగ్రెసు సంఘముల యాబహిష్కారమునను జరిగిన సభలలో ఉపన్యసించలేదు.

సి. ఆర్. గారి సంచారము

కాంగ్రెసేతర సంఘములవారు ఏర్పాటు చేసిన స్వాగత సన్మానసభలలోనే వారు ఉపన్యసించిరి. వారు ప్రజాసామాన్యమును ప్రబోధించుచు చాలాప్రచారంచేశారు. కాని, కాంగ్రెసు మహాసభవారికి తమ సిద్ధాంతములను వారు సచ్ఛదిప్పలేకపోయిరి. మీరు మిక్కిలి వారు చేయుచున్న ప్రచారమును దేశ మంతటను కాంగ్రెసునాయకులు ఎక్కువగా ఖండింపసాగిరి. గాంధిమహాత్ముడు తన అభిప్రాయభేదములను స్పష్టముగా వెల్లడించుటమువల్ల రాజగోపాలాచారిగారు కేవలము ఎండమావుల వెంటాడి తిరుగుచున్నాడనే భావము ప్రజలలో గాఢముగా నాటుకొనినది. తమిళనాడులో రాజాజీగారియెడల అపారగౌరవభావము కలదు. అటువంటి తమిళనాడులోనే వారి ప్రచారము ఫలించలేదు. అట్టి సందర్భములో భారతదేశంలోని మిగిలిన రాష్ట్రములలోని వారిని రాజాజీ తనవైపునకు త్రిప్పుకోగలడనే ఆశ ఇంకా ఎట్లు ఉండగలదు?

ప్రచారంవల్ల కలుగుచున్న నష్టం

రాజాజీవంటి గొప్ప నాయకుడు ఇటువంటి ప్రచారం సాగించుటవల్ల ప్రజాసామాన్యమును మరింత కలవరపరిచినట్లగును. ఐకమత్యభావం అత్యంతావసరమైన యీసమయంలో కాంగ్రెసు మహాసభయందు చీలిక లేర్పరచి అల్లకల్లోలమును ప్రోత్సహించినట్లగును. కాబట్టి రాజాజీగారు ఇంకకుమించి ఇంకా ప్రచారం చేయకుండా ప్రస్తుతం తమ ప్రచారమును కొంతకాలం నిలిపివేసి, జాతీయ స్వాతంత్ర్యపరమావధిని చేరుటకై గాంధిమహాత్ముడు నాయకత్వం వహించి దేశమును నడిపించుటకు రాజాజీగారుకూడా తోడ్పడవలెనని నేను కోరుచున్నాను.

యుక్తివాదంవల్ల ప్రయోజనంవుండదు

మన పూనాతీర్మానమును వ్యర్థతీర్మానమును బ్రిటిషు సామ్రాజ్యవాదులు తిరస్కరించి తృణీకరించియున్నారు. అందువల్ల భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమును యివ్వవలెననే మరఱుగ ప్రధానాంశముగా బ్రిటిషువారు అంగీకరించి వచేటప్ప బ్రిటిషువారితో ఇకముందు రాయబారములను కాంగ్రెసువారు జరుపజాలరని అలహాబాదులో జరిగిన అఖిలభారతకాంగ్రెసు కమిటీ సమావేశంలో జాతీయాత్మగౌరవమునకు అనుసరణముగా తీర్మానము చేయబడెను. అందువల్లనే, "కేంద్రమందు జాతీయ (ప్రభుత్వ మంత్రివర్గము" ఏర్పడవలెననియు, 'మద్రాసురాష్ట్రమునందు సంపూర్ణ రాష్ట్రీయ స్వాతంత్ర్యము" తిరిగి యేర్పడవలెననియు, మన మిప్పుడు వాదించుటకు అవకాశమే లేదు. అట్టి కోరికలు నెరవేరుటకారణమై ఇప్పుడు సి. రాజగోపాలాచారిగారు యుక్తివాదములను చేయుటంవల్ల కూడా ప్రయోజనంలేదు.

అఖండ భారతవర్షము

భారతదేశమును, ముక్కలు ముక్కలుగా నీల్చి పాకిస్థానును, ద్రవిడస్థానును ఏర్పాటుచేయడంవల్లనే స్వరాజ్యమునేది ఏర్పడవనే భావము జాతీయవాదులకు హిందువులకు మహమ్మదీయులకు సిక్కులకు క్రయిస్తవులకు కూడా చాలా కంటకముగా నున్నది. భారతదేశమును ఒక్కటే అఖండ రాజ్యముగా కాపాడుట పవిత్రకార్యమనియు, దానిని ఖండఖండములుగా విభజించుట మహాపాతకమనియు మహాత్ముడు ఖండితముగా చెప్పియున్నాడు.

పాకిస్థాను అంతరార్థము

సంయుక్త పరగణాలలోని ముస్లిం లీగు నాయకుడగు నవాబు ఖలీలుల్ ఉజ్జమాన గారు పాకిస్థానుయొక్క ముఖ్య ప్రయోజనమును ఇటీవల నిర్వచించియున్నారు. ఇండియాలోని మహమ్మదీయ రాజ్యములు ఉత్తరాగ్రికాలోని మహమ్మదీయ రాజ్యములతో కూడా సంపుటీకరించ లేకపోయినను ఆసియాఖండ పశ్చిమప్రాంత మహమ్మదీయ రాజ్యములతోనైనను సంపుటీకరించవలెననే సంకల్పముకలదని చెప్పిరి. కాబట్టి అఖిలప్రపంచ మహమ్మదీయ సామ్రాజ్యములో ఈపాకిస్థానును చేర్చవలెననే సంకల్పము భారతదేశములోని మహమ్మదీయ రాజ్యప్రయోజనములకు కలదని విదితమగుచున్నది. పైకిగా సంయుక్తపరగణాలలోని ముస్లిం లీగు నాయకుడు పాకిస్థాను యొక్క అంతరార్థమును నిర్వచించుటవల్ల రాజాజీగారి వాదన మరింత నిస్సారమైనదనుయన్నది. మహమ్మదీయ రాజ్యములన్నియు సమష్టికూటముగా ఏకీభవించవలెనే ఉద్యమము యిదివరకే ఒకటి బయలుదేరినది. 1937 సం॥ లో అబ్బాటాబాదు నందొక పండబడిక పత్రము వ్రాసికొనబడెను. టర్కి, ఇరాను, ఇరాకు, సౌది, అరాబియా, ఆఫ్ఘనిస్తాను రాజ్యములు కలిసి యీ ఒడంబడికను వ్రాసికొనెను. ఈజిప్టున్నూ, సిరియాయున్నూ ఏదేశీయాధికార ప్రాముఖ్యమునకు లోబడియున్నవగుటచేత ఆ ఒడంబడికలో చేరుటకు వీలులేక పోయెను. మహమ్మదీయులలో పరస్పరము కలహించుచుండిన, సున్నీ తెగవారున్నూ షియా తెగవారున్నూ తమ వైషమ్యములను విరమించుకొనిరి. ఈజిప్టురాజవంశము సున్నీ తెగకు చెందినవారైనను పరిషియారాజవంశమువారు షియా తెగకు చెందినవారైనను, ఈ రెండు రాజవంశములవారును పరస్పర వివాహసంబంధములు చేసికొన్నారు.

ఆసియారాజ్యముల సమాఖ్య

భారతదేశమున్నూ, చైనాయున్నూ స్వతంత్రరాజ్యము లైనయెడల, అట్టి మహమ్మదీయ సామ్రాజ్యమువల్ల మన కెట్టి భయమున్నూలేదు. వారియెడల మనకు అసూయ, అవమానములు కూడా వుండవు. ఆసియాఖండ రాజ్యములన్నియు ఒక పెద్ద సమాఖ్యగా ఏర్పడగలవు. ఈ సమాఖ్యకు భారతదేశము కేంద్రస్థానముగా నుండగలదు. అట్టిచో హిందువులకు మహమ్మదీయులకు బౌద్ధులకు క్రయిస్తవులకు పరస్పర సోదరభావము వృద్ధికాగలదు. అంతియగాక ఆసియాఖండ రాజ్యము లన్నింటియందును ప్రపంచములోని ప్రతి దేశమునందును ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వములు అవిచ్ఛిన్నముగా ఏర్పడగలవు. కాని, జపాను సామ్రాజ్యాధికారమున్నూ, బ్రిటిషు సామ్రాజ్యాధికారమున్నూ ఆసియాఖండ రాజ్యాల స్వాతంత్ర్యమునకు పెద్ద ప్రతిబంధకము గానున్నవి. గాంధిమహాత్ముడు చెప్పినట్లుగా భారతదేశం స్వతంత్రదేశమైననే తప్ప ఈసాంఘిక విద్వేషము లన్నియు పరిష్కరింపబడజాలవు. కాబట్టి కాంగ్రెసువారు లందరును పూర్తిగా ఏకీభవించి ఒక్కనాయకత్వంక్రింద కృషిచెయ్యాలి.

'పాకిస్థాన్‌ను తుదివరకు ఎదిర్చి తీరెదము'

డా॥ వరదరాజులునాయుడు ప్రతిజ్ఞ

మదరాసులో పాకిస్థాన్ ప్రతికూల ప్రచార ప్రారంభము

చెన్నపురి, జూను 8:—

'శంకర రామానుజాది మతకర్తలకు పుట్టినిల్లై' మహాభక్తులకు నాయనారులకు, ఆళ్వారులకు నిలయమై శివాజీవంటి నక్షత్రపతులకు వీరవిహారమై వెలసిన పవిత్ర దక్షిణాపథక్షేత్ర ప్రతిమల నొక్కటేటిలో గంగపాజేసి రాజగోపాలాచారి కుయుక్తికి పాల్పడి అఖండ భారతమును ఖండతుండములుగ జేయవలెనను 'పాప కార్యము'నకు వత్తాసినిచ్చి ఎవలేని అపయశస్సును కూర్చుట మన దౌర్భాగ్యమనవలెను. హైందవుడైనవా డెవ్వడు కంఠములో ప్రాణమున్నంతవరకు దీనికి హర్షించడు' అని డా॥ వి వరదరాజులు నాయుడుగారు, హిందూమహాసభ ఆగ్వర్యమున గోఖలేహాలులో పాకిస్థాన్ ప్రతికూలప్రచారప్రారంభము సందర్భమున నిన్న సాయంత్రం జరిగిన బహిరంగసభలో మాట్లాడుచూ చెప్పిరి.

పట్టపట్టమునకు, గ్రామ గ్రామమున కు ఈ ప్రతికూలప్రచారము సాగింపవలెనని వీరసావర్కరు సందేశమంపిరి.

డా॥ వరదరాజులునాయుడు

"భారతదేశమును కోసి ఇవ్వమన్న ఎవ్వడునూ అంగీకరించడు. పాకిస్థాన్ నిచ్చుట ఆవును రెండుగ కోయుటేనని రాజాజీ చెప్పినంత పరుషముగ ఎవ్వరును చెప్పలేదు. ఒక్క దేశమున ఒక్కజాతికన్న ఉండుటను వీరు లేదు. అట్టి రాజగోపాలాచారి జపానుదాడి నెదుర్కోవలెనను విషయమై జాతీయప్రభుత్వ స్థాపనకు దేశమును ఖండఖండముల జేయనిమ్మనుట మతిభ్రమణ మనవలెను. పాకిస్థాన్ వచ్చినచో సరిహద్దులయందు నిరంతరము పోరుతప్పదు. ఎన్నియో స్థానములు బయలుదేరి సంప్రదాయసిద్ధముగవచ్చు భారతైక్యము బుగ్గిఅయి ఏ జపానువైపోతే ఎరుగొక్కనుటకు ఆయన ఈకార్యమునకు పూనుకొనినాడో అది విఫల మగుటయేగాక, విజేతలకు కారకుడై, శత్రువుకు అనుకూలము జేసినవా డగుచున్నాడు. ఎవరో కొద్దిమంది ముస్లింలు ఆక్షేపించిరని అసెంబ్లీలో వందేమాతరం పాటనిలిపి స్థానికసంస్థలపైనుండి కాంగ్రెసు జెండాలదింపుటకు గూడా ఉత్తర్వుల నిచ్చి, పాఠశాలలనుండి గాంధీపటముల తొలగించుటకు ఒప్పందపడి ముస్లింల ప్రతి అన్యాయ వాంఛను లొంగుటవల్లనే ఇంతవరకు వచ్చినది హిందువులు తమ దేహములో హిందూరక్తం ప్రవహించునంతవరకు భారతవిభజన నెదిర్చి తీరెదరు. స్వరాజ్యము బ్రిటిషువారు మనకు తాంబూలములో పెట్టి ఫలప్రదానముగ నిచ్చెదరని మేము తలంపము. అది మన శక్తి కల్లనే సాధించవలెను, బ్రిటిషు వారు పోవలెనని హిందూ మహాసభవారుగూడా అత్యంతము కోరుచునేయున్నారు. ఏమైననూ, స్వరాజ్యము వచ్చినను, రాకపోయిననూ పాకిస్థాన్ మటుకు సంఘటింప మే మనుతింపము. తుదివరకు మేము యెదిర్చి తీరెదము. (హర్షం).

శ్రీ వైడా సుబ్బరామశాస్త్రిగారు

'భారతమాత దాస్యబంధముల నూడదీయుట కొంత ఆలస్యమైననూ, జీవనముతో కట్టువిప్పునట్లు మనము చూడవలెను. ముస్లింలకు పాకిస్థాన్ ఇచ్చెదమనుట మంకుతనము చేయు పిల్లవానికి చందమామను తెచ్చి ఊరడించెదనన్నట్లున్నది. రాజగోపాలాచారి దుష్ప్రచారము హిందూమతమునకు, పేరు పురుసుకొనగలదు. హిందువు లందరు ఎట్టి త్యాగానికైనా సంసిద్ధులు. భారతవిభజనను ప్రతిఘటించితీరెదరు. శివాజీవంటి వీరశిఖామణులు నేడు కావలసియున్నారు. ఈపాకిస్థాన్‌వల్ల ముస్లింజన సామాన్యమొత్తమాత్రం సౌఖ్యపడదు. ఒకడు దుర్మార్గమున పోవుచున్నప్పుడు దండించియైననూ సన్మార్గమునకు త్రిప్పవలెనుగాని పూరకొనుట దేశద్రోహమేయగును అనిరి.

శ్రీ ఎం. వి. సీతారామయ్య, ఎం. వెంకట్రామయ్యపంతులు, శ్రీ పాదశంకర్ గారలు, శ్రీ సి. రాజగోపాలాచారి మంత్రివర్గ ప్రయత్నములను పాకిస్థాన్ ప్రచార అనర్థములను ఖండించిరి.

అగ్గిపెట్టెల ధరలు

చెన్నపురి, జూన్ 6:—

అగ్గిపెట్టెల చిల్లర అమ్మకాలను నిర్ణయిస్తూ భారతప్రభుత్వం ఈక్రిందివిధంగా ధరలు నిర్ణయించింది. 40 పుల్లలుగల పెట్టె ½ పైసలు. 60 పుల్లలు ఆరు పైసలు. 80 పుల్లలు 9 పైసలు. ఈధరలను మించి అమ్మితే నేరంక్రింద గణిస్తారు. పెట్టె అరణా కూడా అమ్ముతున్నారని ప్రభుత్వానికి తెలిసింది. ఈరాష్ట్రంలో ½ పైస లేదు. కాబట్టి మిగిలిన అరపైసకు ఒకబీడీయో, ఏక వక్కో పుచ్చుకోవచ్చు. అయిదు పైసలకు మించి అమ్మటం అన్యాయం. ఈ ధరలప్రకారం వర్తకులమ్మేటట్లు కలెక్టర్లు శ్రద్ధవహించి దీనిని లంఘించినవారిని దండించవలసిందిగ ఉత్తర్వులివ్వబడినదని మద్రాసు ప్రభుత్వప్రకటన చెపుతోంది.

సామాన్యప్రజల జీవనవ్యయం

మదరాసు ప్రభుత్వం యీ క్రిందివిధంగా ప్రకటించిరి.

"30-5-1942 తో అంతమైన వారములో మదరాసు నగరంలోని ప్రజలలో కూలిపనులుచేసే జీవించవలసిన సామాన్య ప్రజల జీవనవ్యయము 122. 23-5-42 తో అంతమయిన వారములలో 121. పప్పు దినుసులు, కాయగూరలు, చొక్కాగుడ్డలు, భాన్యాలు మొదలైనవాటిధర హెచ్చినందున గతవారంలో వ్యయము కన్న పాయింటు అధిక మయింది".

పెన్షనులు

చెల్లించుటకు ఏర్పాటులు

మద్రాసు, జూను 6:—

ప్రభుత్వప్రకటన:—

మద్రాసు సిటీలో జూన్ పెన్షన్లు తీసుకునే పెన్షనర్లు గమనించవలసిన విషయాలు. రూ 50 లోపలవాళ్లు పోస్టల్ మనియార్డరు ద్వారా ఉపకారచేతవాలుతీసుకుంటున్నట్లైతే రూ 100/- అంతకు తక్కువ ఉపకారచేతవాలు తీసుకొనేవాళ్లు బెంకుమూను అక్కౌంటెంటు జనరల్ ఆఫీసునుంచి పోస్టల్ మణియార్డరుద్వారా తమ పెన్షనులు తెప్పించుకోవాలి. అయిదురోజులు ముందర తమ పెన్షను బిల్లులను బ్యాంకర్లకు గాని, ఏజెంట్లకు గాని పంపి వాళ్ల ద్వారా అక్కౌంటెంటు జనరల్ ఆఫీసునుంచి చెక్కులు తెప్పించుకొనవచ్చు. బ్యాంకు ద్వారాగాని, పోస్టుద్వారాగాని తెప్పించవలచినవాళ్లు పైదా పేట డిస్ట్రిక్టుట్రెజరీకోసం తీసుకోవచ్చు. పెన్షనర్లు బెంకుమూను అక్కౌంటెంటు జనరల్ ఆఫీసుకు తమతమ పెన్షను ట్రాన్స్‌ఫరు చేయించుకోవాలి. జూలై 1వ తేదీనుంచి ఈ పద్ధతి అమలునకు వస్తుంది.

తిరుపతి ప్రాచ్యవిద్యా పరిషత్తు

కొత్త డైరెక్టరునియామకం

తిరుపతి, జూన్ 6:—

తిరుపతిదేవస్థాన కమిటీవారు నిన్నటి రోజున సమావేశమై తిరుపతి శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య విద్యాపరిషత్తునకు విజయనగరము సంస్కృత కళాశాల ప్రిన్సిపాలుగానున్న శ్రీ రామానుజస్వామివారిని డైరెక్టరుగా నియమించిరి. వీరు త్వరలో చార్జీ పుచ్చుకొనెదరని తెలియుచున్నది. (స్వ. వి)

తిరుపతి దేవస్థానం కమిటీ

నూతన సభ్యుల నియామకం

తిరునుల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులుగా ఈదిగువవారిని గవర్నరుగారు నియమించిరి:—1. శ్రీ మహంతు ప్రయాగవాసీగారు, 2. టి. సి. శ్రీనివాసయ్యంగారు (మధురై), 3. శ్రీ జి గర్ల మూడి కుప్పుస్వామిచౌదరిగారు (గుంటూరుజిల్లా) 4. శ్రీ రేవాను బహదూరు కె. వైదేశికామణి ముదల్వారు, మదరాసు.

మదరాసు రేడియో

మంగళవారం, జూను 9

కార్యక్రమ వివరాలు

(211, 41.27, 60.98 మీటర్లు.)

వార్తలు

అరవంలో వార్తలు. ఉద. 7-20 గం. మధ్యా. 2-0 గం. సాయం. 6-35 గం. రాత్రి. 8-25 గం. తెలుగులో వార్తలు. ఉద. 7-30 గం మధ్యా. 2-5 గం, సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. ఆంగ్లమున వార్తలు. ఉదయం. 8-0 గం. మధ్యా. 1-30 సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్య వార్తలు. 6-15 గం. స్థానికవార్తలు. రాత్రి. 8-15 గం. మళయాళంవార్తలు. సాయం. 5-15 గం. కన్నడమున వార్తలు. సాయం. 5-52 గం, బి. బి. సి. కార్యక్రమం. రాత్రి. 9 30 గం. సుండి 10-0 గం.

సంగీతం

యస్. పి. సీతాలక్ష్మి (గాత్రం) మధ్యా. 2-30 గం. రాత్రి. 7-15 గం. విజయ (గాత్రం) సాయం. 4-0 గం. సి. లక్ష్మీకాంతమ్మ (మురళి) సాయం. 5-0 గం. రాత్రి. 9-30 గం. జంత్రపమ్మేళనం. సాయం. 6.45 గం. శ్రీ బి. యస్. రాజ అయ్యంగారు (గాత్రం) రాత్రి. 7-45 గం. సుండి 9-0 గం. వరకు.

ప్రసంగాలు

శ్రీలకై ప్రసారం (తమిళం) మధ్యా. 1-0 గం. బదులుదాడి. సాయం. 6-10 గం. ఆర్థిక పూర్ణత్వంగూర్చి తెలుగు ప్రసంగం. సాయం. 7-0 గం. ఆక్సిస్ ప్రచారం గూర్చి ప్రసంగం. రాత్రి. 9-0 గం గ్రామీయులకై ప్రసారం (తెలుగు) సాయం. 6-35 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం; మధ్యా. 1-35 గం; 2-10 గం; సాయం. 5-45 గం; 6-20 గం

విదేశధరలు

లండను మార్కెటు

లండను, జూన్ 6:—

	తంతెమొదట	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
,,		4.08½	4 08½
,, మాడ్రిడ్		40.5	40.5
,, మాంట్రియల్		4.48/4.47	4.48/4.47
,, బరక్		17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)		1/5-31/32	1/5.31/32
,, బొంబాయి (వి)		1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, జూన్ 6:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
జూలై	18.47/18.47	17.90/17.91
అక్టోబరు	18 70/18 71	18.20/18.20
డిసంబరు	18.85/18.85	18 32/18 37
జనవరి	18.93/18 93	18.42/18.42
మార్చి	19.05/19.05	18.53/18.53
మే	19.15/19.15	18.60/18 60
మధ్యరకము హాజరు	19.93	19.44
July (Highest)	18.40 at	10.00
,, (Lowest)	17.88 at	11.06

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 6 —

వెనుకటి ముగింపు నేటి ముగింపు

టి. టి. న్యూయార్కు లండనుమీద 4.03¾ 4.03¾

బంగారు వెండి ధరలు

బొంబాయి, జూన్ 6:—

టంకశాలబంగారు తయారు తు 1-కి	48-9-0
మొదటి వాయిదా (డ్యూటితో)	48-8-0
రెండవ వాయిదా ,,	
వెండి 100 తులములకు తయారు	80-4-0
మొదటి వాయిదా (డ్యూటితో)	77-12-0
సవరను 1-కి	87-8-0

ఎప్పటికప్పుడు హాజరు ¼% వడ్డీ

FREE
STANDARD HEALTH
A treatise giving sensational information on Body-building, Rejuvenation and other topics of vital interest.
GREENFIELDS LIMITED
SRINAGAR KASHMIR

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 8:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషిక్‌పప్పు ఆఫీసురకం	36-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనలు గలది 1-కి) వెల చెక్కురకం	81-0-0
ఎక్స్‌సెల్లర్	87-0-0
టెంకాయనూనె 88 పౌనలుగల డబ్బా 1-కి	11-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుసెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనలు గలది 1-వ రకం	115-0-0

చక్కెర

ప్యారీ యస్. ఓ. ఆర్ 38-8-9

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 6

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	199 4 0
ఉమ్రా	(జూలై)	177 0.0
బెంగాల్	(జూలై)	166 0 0
బ్రోచ్ అత్యధిక ధర	(జూలై-ఆగస్టు)	202 0 0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	196-0-0

ఒకసభ్యుడు చనిపోయినందున దూది మార్కెటు ముందుగా మూయబడెను. దూది ధర నిలుకడతో ప్రారంభమై కొంతసేపరంవల్ల పెరిగి అనంతరం మందగించి ముగింపువేళకు తక్కువతో నిలుకడలో నుండెను.

"పల్నాటి పౌరుషము"
(నాటక) అశోకవనము; రామదాసు; కురరి (కావ్య) ఒక్కొక్కటి 10 అ. షాపులలో! కావ్యరత్నమాలగురువుగారి సామాన్యజనులకూడ మెప్పించువాడు కవి. (కురరి నామముల రామచంద్రరావు, బ్రాడీపేట, గుంటూరు.)

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి యీక్రింది మందులు యీ క్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.
ఆరోగ్యసుధ: సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మాత్రలు రు. 4-0-0
స్త్రీసుధ: స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు 60 మాత్రలు రు. 3-0-0
ఆనందసుధ: బలహీనత, సమస్త వ్యాధులకు డా॥ రు. 2-8-0
ప్రదరామృతము: స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ రు. 4-0-0
ప్రమేహసుధ: సమస్త శుక్లనష్టములకు 60 మాత్రలు రు. 4-0-0
బాలసుధ: బాలుర జ్వరము, అజీర్ణము మొ॥ వానికి 50 మా॥ రు. 1-0-0
దివ్యామృతము: కీళ్లనొప్పులు మొదలగు సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 4-0-0
జ్వరసుధ: సమస్త జ్వరములకు 100 మాత్రలు రు. 5-0-0
విషమజ్వరసుధ: చలిజ్వరము మొదలగు వానికి 60 మా॥ రు. 5-0-0
అజీర్ణసుధ: సమస్త అజీర్ణ వ్యాధులకు 100 మాత్రలు రు. 6-0-0
ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములును, అత్యుపయోగకరము లగు వైద్యగ్రంథములును దొరకగలవు. కేట్లాగు ఉచితము.



F. S. 1951



ఈ అనిశ్చయమైన భవిష్యత్తునందు ఒక నిజము మాత్రము బయల్పడుచున్నది: అదేమన-ఇండియా ఎప్పటికిని వ్యవసాయ దేశముగానే యుండకతప్పదు. కర్షక కార్మికసుఖజీవితములమీదనే మన దేశ పారిశ్రామికాభివృద్ధికూడా ఆధారపడి ఉంటుంది.

వ్యవసాయమునకు ప్రస్తుతము సాధుజంతువులైన ఎద్దులే ముఖ్యాధారము కాన అధికఆహారము, గడ్డివగైరాలు ఒక దాని మీద నొకటి సంబంధించియున్నవి. ఆవుపాలు సమృద్ధిగా లేనియెడల పట్టణవాసులకుగాని, గ్రామస్థులకుగాని సంతృప్తిమైన ఆహారముండదు.

అన్నికాలములకు సంబంధించి యున్న యీ అవసరములకు ప్రస్తుత యుద్ధపరిస్థితులు తగిన సావకాశము ఏర్పరచినవి—ఎక్కువ భూమిని సాగుబడికి తీసుకువచ్చుట, మంచి విత్తనము లుపయోగించుట, వ్యవసాయములో ఆధునిక మార్పులను ఆచరణలో పెట్టుట.

మీకు వ్యవసాయ దారునితో ఏవిధమైన సంబంధము లేనప్పటికిని, ఈవార్తను వానికి తెలియపరచుము; మార్కెట్‌లో ముఖ్యావసరముకాని పంటలను పండించవద్దని చెప్పుము.

అధిక ఆహారము పండించుడు

హిందూదేశపు యుద్ధదళమును తయారు చేయుడు

Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, 7 Thambu Chetty Street Madras